


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

# ఎన్టీఆర్‌ను మరువం... ఆయన మార్గం విడవం



- తెలుగుజాతిని ఎవరెస్ట్ ఎత్తులో నిలిపిన మహానేత
- ఎన్టీఆర్ స్ఫూర్తితోనే కూటమి ప్రభుత్వ పాలన
- ప్రాణం కంటే పార్టీనే మిన్న అనే కార్యకర్తలు టీడీపీకే సొంతం
- కార్యకర్తల వల్లే సీఎం సీటులో కూర్చున్నా
- నేటి అధికారం వెనుక వారి త్యాగాలు ఎనలేనివి
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతి సభలో సీఎం చంద్రబాబు

3

కారణజన్ముడు, యుగ పురుషుడు, పేదల పెన్నిధి, 'అన్న' నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళి అర్పిస్తున్నాను. సినీ వినీలాకాశంలో ధృవతారగా వెలిగి, రాజకీయ కురుక్షేత్రంలో అజేయుడైన 'అన్న' ఎన్టీఆర్ తరతరాల చరిత్రను తిరగరాసిన ధీరోదాత్తుడు. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ఆకాశమంత ఎత్తులో నిలబెట్టేందుకు పోరాటం చేసిన ఆయన మనందరికీ ప్రాతఃస్మరణీయుడు. కిలో రెండు రూపాయల బియ్యం, సామాజిక భద్రతా పింఛన్లు, పక్కా ఇళ్ల నిర్మాణం, రైతుకు విద్యుత్, మండల వ్యవస్థతో స్థానిక స్వపరిపాలన, ఆడబిడ్డలకు ఆస్తిలో హక్కు, రాయలసీమకు సాగు, తాగునీటి ప్రాజెక్టులు లాంటి అనితరసాధ్యమైన సంక్షేమ అభివృద్ధి పథకాలతో చరిత్ర గతిని మార్చిన ఆ మహనీయుడు మనకు ఆదర్శం. ఆయన వేసిన బాట అనుసరణీయం. మరొక్కమారు ఆయనకు స్మృత్యంజలి ఘటిస్తున్నాను.

ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన సభలో పాల్గొని ఘన నివాళి అర్పించాను. ఆయన స్ఫూర్తితో పని చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చాను. పేదల సంక్షేమమే లక్ష్యంగా ఎన్టీఆర్ అమలు చేసిన సంస్కరణలు నేటికీ ప్రజలకు మేలు చేస్తున్నాయి. అన్న క్యాంటీన్ల ఏర్పాటు, ప్రతీ పేదవాడికి ఇల్లు, పింఛన్లు రూ.4,000 పెంపు వంటి కార్యక్రమాలతో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తోంది. సంక్షేమం-అభివృద్ధి కార్యక్రమాలతో ఎన్టీఆర్‌ను గుర్తుకుతెచ్చేలా సుపరిపాలన అందిస్తున్నాం.

- సీఎం చంద్రబాబు నాయుడు

తెలుగు జాతి ఆత్మగౌరవ పతాకం, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, మహా నాయకుడు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నాను. తారక రాముడు పోషించిన పౌరాణిక పాత్రల ఫోటోలను ఇళ్లలో పెట్టుకొని ప్రజలు దేవుడిగా పూజిస్తుండడం ఎన్టీఆర్‌కి మాత్రమే దక్కిన అరుదైన వరం. మీరు భౌతికంగా దూరమై ఇన్నేళ్లయినా, తెలుగువారి హృదయాల్లో సజీవంగా ఉన్న తాతయ్యా.. మీ జన్మ ధన్యమయ్యా!

- మంత్రి నారా లోకేష్

## వైసీపీ పుట్టుకే ఫేక్..!

- క్రెడిట్ చోరీ అంటూ దొంగమాటలు, విషపు రాతలు
- క్రెడిట్ ఎవరిదో... క్రెడిబిలిటీ ఎవరికుందో ప్రజలకు తెలుసు
- అభివృద్ధి ఆలోచనే చేయలేనివాళ్లు నేడు క్రెడిట్ కోసం పాకులాడుతున్నారు
- మూడు ముక్కలాటతో మూడు ప్రాంతాల్లోనూ దెబ్బతిన్నారు
- పొలిటికల్ రౌడీలు తయారయ్యారు
- రాజకీయ ముసుగులో నేరాలు చేస్తున్నారు
- పిన్నమ్మ తాళి తెంచినా కాపాడేవారిని ఏమనాలి?
- నాడు నా ఇంటిగేటుకు కట్టిన తాళ్లే... వాళ్ల పాలిట రాజకీయ ఉరితాళ్లు అయ్యాయి
- పల్నాడులో ఫ్యాక్షనిజం చేయనివ్వం... అణిచేస్తాం
- ఎన్టీఆర్ వర్ధంతి సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు



3

## దావోస్ బయలుదేరిన సీఎం చంద్రబాబు

- మంత్రి లోకేష్ కూడా



3

## ఏపీలో లక్షమంది 'క్వాంటం' నిపుణుల తయారీ లక్ష్యం



- అడ్వాన్స్‌డ్ క్వాంటం స్కిల్లింగ్ కోర్సుకు 50 వేల మంది నమోదు
- ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం

3

## క్రిమినల్ క్రెడిట్‌ను ఎవరు చోరీ చేస్తారు?

- పిన్నమ్మ తాళి తెంచిన నరహంతకుల్ని కాపాడుతున్న క్రిమినల్ క్రెడిట్‌లో ఆయనకు ఆయనే సాటి.. ఇందులో జగన్‌కు లేదు పోటీ
- చోరీ ఆస్తుల కోసం తల్లి.. చెల్లికి సున్నం పెట్టిన క్రెడిట్‌లో ఆయనకు ఆయనే సాటి
- తండ్రి శవాన్ని పెట్టుకొని పదవి కోసం సంతకాల సేకరణకు పాకులాడిన క్రెడిట్‌ను ఎవరు చోరీ చేస్తారు?
- కమీషన్ల కోసం పరిశ్రమలపై దాడులు చేయించి.. పెట్టుబడులను పొరుగు రాష్ట్రాలకు తరిమివేసిన క్రెడిట్‌ను ఎవరు చోరీ చేస్తారు?
- ఇసుక మాఫియాకు సొంత జిల్లాలోని అన్నమయ్య డ్యాంను గల్లంతు చేసి 39 మంది ప్రాణాలు పోగొట్టిన క్రెడిట్ ను ఎవరు చోరీ చేస్తారు?
- విషపూరిత మద్యంపోసి 30వేల మంది పేదల ప్రాణాలు పోగొట్టిన క్రెడిట్‌ను ఎవరు చోరీ చేస్తారు?
- పరకామణిలో దేవుని సొమ్ము దిగమింగిన చోరీని చిన్నదిగా చిత్రీకరించిన నరకప్రాయ క్రెడిట్‌ను ఎవరు చోరీ చేస్తారు?
- స్కూల్లో ప్రశ్నపత్రం చోరీతో మొదలై రూ.43 వేల కోట్లు క్విడ్ ప్రోకో కుంభకోణ క్రెడిట్‌ను ఎవరు చోరీ చేయగలరు?
- ఐదేళ్ల పాలనలోనే లాండ్,శాండ్,వైన్,మైన్, గంజాయి, డ్రగ్స్, ఆస్తుల కబ్జా, మాఫియాలతో పార్టీ నడిపే క్రెడిట్ ఎవరు చోరీ చేస్తారు?
- రాజకీయ లబ్ధికోసం కుల,మత,ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టే సైకో క్రెడిట్ ను ఎవరు చోరీ చేస్తారు
- రప్పారప్పాను నిస్సిగ్గుగా బహిరంగంగా బలపరచే క్రిమినల్ క్రెడిట్‌ను ఎవరు చోరీ చేస్తారు?
- ప్రజా వేదికను కూల్చివేసిన విధ్వంస క్రెడిట్‌ను ఎవరు చోరీ చేస్తారు?
- మాస్కుఅడిగిన పాపానికి డాక్టర్ సుధాకర్ ప్రాణాలు పోగొట్టిన క్రెడిట్ ను ఎవరు చోరీ చేస్తారు?

*తన అవలక్షణాల్ని ఎదుటి వారికి అంటగట్టి చెప్పిన అబద్ధమే వందసార్లు చెప్పడం జగన్ నైజం. రాసిన అబద్ధమే వెయ్యి సార్లు రాయడం అవినీతి పత్రిక సాక్షి దిదిగజారుడుతనం కాదా?*


**అభివృద్ధిలోచంద్రన్నకు లేదు పోటీ.. ఆయనకు ఆయనే సాటి :**

- విజన్ 2020 ఫలం సైబరాబాద్ అనేది జగమెరిగిన సత్యం కాదా?
- కరువుసీమ అనంతలో కియా కార్ల పరిశ్రమ చందన్న క్రెడిట్ అనేది జగమెరిగిన సత్యంకాదా?
- పట్టిసీమ.. హంద్రీనీవాను రికార్డ్ టైంలో పూర్తి చేసిన క్రెడిట్ చంద్రన్నది కాదా?
- షంషాబాద్..భోగాపురం ఎయిర్‌పోర్టుల్ని ప్రపంచ స్థాయిలో నిర్మించిన క్రెడిట్ చంద్రన్నది కాదా?
- శ్రీకాళహస్తి లోని తెలుగుగంగ జలాల్ని తిరుమల కొండపైకి నడిపిన క్రెడిట్ చంద్రన్నది కాదా?
- జాతీయ రహదారులకు పురుడు పోసిన క్రెడిట్ చంద్రన్నది కాదా?
- లక్షలాది గృహాలు నిర్మించిన క్రెడిట్ చంద్రన్నది కాదా?
- రాజధాని కోసం ఉచితంగా 50 వేల ఎకరాలు సేకరించి ప్రపంచంలోనే ఆదర్శం సృష్టించింది చంద్రన్నేఅనేదిజగమెరిగినసత్యంకాదా?
- అసాధ్యాల్ని సుసాధ్యం చేస్తూ పోలవరం.. నదుల అనుసంధానం శరవేగంగా నిర్మిస్తున్న క్రెడిట్ చంద్రబాబుదే అనేది జగమెరిగినసత్యంకాదా?
- లక్షలాది కోట్ల రూపాయల పెట్టుబడులు ఆకర్షణా క్రెడిట్ చంద్రబాబుదే అనేది జగమెరిగినసత్యంకాదా?
- గూగుల్ డేటా సెంటర్‌ను ఒప్పించి, మెప్పించి, రప్పించిన క్రెడిట్ నారా లోకేష్‌దే అనేది నెటిజనులెరిగిన సత్యం కాదా?
- చంద్రబాబు.. లోకేష్ పుట్టించిన బిడ్డల్ని నా బిడ్డలంటూ క్లైయిమ్ చేసుకోవడం జగన్ సిగ్గుమాలినతనం కాదా?
- చంద్రబాబు విజన్ కు.. ఆయన శ్రమకు ఆయనకు ఆయనే సాటి.. ఆయనకు లేదు పోటీ
- దీర్ఘకాలం ప్రజామోదం.. పార్టీ ఆమోదం పొందిన ఏకవీర చంద్రన్నే.

# ఎన్టీఆర్‌ను మరువం...
# ఆయన మార్గం విడవం



- తెలుగుజాతిని ఎవరెస్ట్ ఎత్తులో నిలిపిన మహానేత
- ఎన్టీఆర్ స్ఫూర్తితోనే కూటమి ప్రభుత్వ పాలన
- ప్రాణం కంటే పార్టీనే మిన్న అనే కార్యకర్తలు టీడీపీకే సొంతం
- కార్యకర్తల వల్లే సీఎం సీటులో కూర్చున్నా
- నేటి అధికారం వెనుక వారి త్యాగాలు ఎనలేనివి
- టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతి సభలో సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్యరథం): తెలుగుజాతిని ఎవరెస్ట్ శిఖరమంత ఎత్తున నిలిపిన నందమూరి తారక రామారావును ఎన్నటికీ మరువలేమని... ఆయన చూపిన మార్గాన్ని విడవబోమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా ఆదివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. తొలుత పార్టీ కార్యాలయంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలేసి నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బ్లడ్ డొనేషన్ శిబిరంలో రక్తదానం చేసిన వారికి సీఎం చంద్రబాబు సర్టిఫికెట్లు అందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ...ఎన్టీఆర్ దూరమై 30 ఏళ్లు అవుతున్నా తెలుగు జాతి గుండెల్లో శాశ్వతంగా నిలిచిన ఏకైక నాయకుడన్నారు. తెలుగు జాతి ఖ్యాతిని ఎవరెస్ట్ అంత ఎత్తుకు తీసుకెళ్లిన యుగపురుషుడు. మన ఆరాధ్య దైవం ఎన్టీఆర్. పార్టీ పెట్టిన 9 నెలల్లో అధికారంలోకి వచ్చి... ఒక చరిత్ర సృష్టించారు. దేశంలో సుపరిపాలనకు ఎన్టీఆర్ అర్థం చెప్పారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు నాంది పలికారు. విద్యావంతులు, బడగులు, మేధావులకు టికెట్లు ఇచ్చి సమర్థులను ఎన్టీఆర్ రాజకీయాల్లోకి తీసుకొచ్చారు. సామాజిక న్యాయం చేశారు... తెలుగు జాతి ఆత్మగౌరవ నినాదంతో ముందుకెళ్లారు. పేదల అభ్యున్నతే లక్ష్యంగా పాలన చేపట్టారు. పొట్టి శ్రీరాములు భాషా ప్రాయుక్త రాష్ట్రం కోసం పోరాడి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని సాధిస్తే.. మదరాసీలు అని తెలుగు వాళ్లను పిలుస్తున్న రోజుల్లో తెలుగు జాతికి ఎన్టీఆర్ గుర్తింపు తెచ్చారు. పాలనలో ఎన్టీఆర్ సంస్కరణలు తీసుకొచ్చారు. బడుగుల కోసం కొత్త చట్టాలు తీసుకొచ్చారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారు. తర్వాత అది దేశంలో చట్టం అయింది. బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించారు. మహిళలకు స్థానిక సంస్థల్లో 9 శాతం రిజర్వేషన్లు కల్పించారు. దాన్ని నేను 33 శాతం చేశాను. రాబోయే ఎన్నికల్లో పార్లమెంట్, శాసనసభల్లో 33 శాతం సీట్లు మహిళలకు రాబోతున్నాయి. ఇది మార్పుకు నాంది అని ముఖ్యమంత్రి చెప్పారు.

### రామన్న బాటలో...

పేదల కోసం ఎన్టీఆర్ రూ.2కే కేజీ బియ్యం ఇచ్చారు... ఆహార భద్రతకు నాంది పలికారు. తిరుమలలో అన్నదానం ప్రవేశపెట్టారు. ఇప్పుడు ప్రతి రోజూ లక్ష మందికి తిరుమలలో నిత్యం అన్నదానం జరుగుతోంది. నేడు మనం అన్న క్యాంటీన్ల ద్వారా రూ.5 లకే అన్నం పెడుతున్నాం. అన్ని నియోజక వర్గాల్లో అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేస్తాం. వృద్ధులకు రూ.35లతో ఎన్టీఆర్ పింఛను ప్రారంభించారు. దాన్ని నేను రూ.70చేశాను. ఆ తర్వాత కాలంలో రూ.200 నుంచి ఒకేసారి రూ.2000లకు, ఇప్పుడు రూ.4 వేలకు పెంచాం. పేదలకు ఎన్టీఆర్ పక్కా ఇళ్లను ఇచ్చారు. అదే బాటలో ఇప్పుడు మన ప్రభుత్వం కూడా పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణాలు చేపట్టి పేదలతో సామూహిక గృహ ప్రవేశాలు చేయిస్తున్నాం. కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించి ఇస్తోంది. ఇటీవల 3లక్షల గృహప్రవేశాలు చేశాం. వచ్చే ఉగాది రోజున 5 లక్షల గృహ ప్రవేశాలు ఉంటాయి. మరో 3 ఏళ్లలో అందరికీ ఇల్లు నిర్మించి ఇస్తాం. సూపర్ 6ను సూపర్ హిట్ చేశాం. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం సక్సెస్‌చేశాం. ఆర్థిక ఇబ్బందులున్నా ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు పని చేస్తున్నాం. 2024లో ఇచ్చిన హామీలు నెరవేర్చుతున్నాం. పెన్షన్లు పెంచాం. మెగా డీఎస్సీ నిర్వహించి ఉద్యోగాలు ఇచ్చాం. పోలీస్ ఉద్యోగాలు ఇచ్చాం. మరిన్ని ఉద్యోగాలు చేపడతాం. చదువుకున్న ఏ ఒక్కవ్యక్తి ఖాళీగా ఉండకుండా ఉపాధి కల్పించేందుకు ముందుకెళ్తున్నాం. రికార్డులు తారు మారు చేయకుండా ఉండేందుకు ఎన్టీఆర్ ఒకప్పుడు మున్సబ్, కరణం వ్యవస్థను రద్దుచేశారు. గత పాలకులు కొత్త గ్రామాధికారులను తీసుకొచ్చి ప్రజల ఆస్తులు కొట్టేయాలని చూశారు.వారసత్వంగా వచ్చిన భూముల పత్రాలపై వారిఫోటోలు వేసుకున్నారు.అడ్డదిడ్డంగా వ్యవహరించి భూములను 22ఏలో పెట్టారు. చెప్పిన మాట ప్రకారం ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేశాం. పట్టాదారు పుస్తకాల్లో గత పాలకులు ఫోటోలు తొలగించి రాజముద్రతో పట్టాదారు పుస్తకాలు అందిస్తున్నాం. రీ-సర్వేను పక్కాగా చేస్తున్నాం. బ్లాక్ చైన్ విధానం తెస్తున్నాం. క్యూఆర్ కోడ్ విధానం తీసుకొచ్చాం. రికార్డులను ట్యాంపర్ చేస్తే జైలుకు వెళ్తారని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

### ప్రతి ఎకరాకు నీరు... విద్యుత్ ఛార్జీల తగ్గింపు

గత ప్రభుత్వంలో టీచర్లను మద్యం దుకాణాల వద్ద కాపలా పెట్టారు. వారికి రావాల్సిన బకాయిలు అడిగితే తప్పుడు కేసులు పెట్టారు. నేడు ఉద్యోగులను గౌరవించి బకాయిలు, డీఏలు చెల్లిస్తున్నాం. కొన్ని బకాయిలు చెల్లించి వారు ఆనందంగా సంక్రాంతి పండుగ జరుపుకునేలా చేశాం. దేశంలోకి వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వచ్చాయి. కాకినాడలో దేశంలో ఎక్కడాలేని విధంగా ఏఎమ్‌గ్రీన్ అమోనియా ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశాం. ఇదీ తెలుగువారి సత్తా. ఎన్టీఆర్ వచ్చాక కృష్ణా జలాలు వాడుకునే హక్కు ఉందని చూపించారు. తెలుగు గంగ ద్వారా చెన్నైకు నీళ్లివ్వడంతోపాటు... సీమకు కూడా నీళ్లు వచ్చేలా చేశారు. కాల్వల ద్వారా వచ్చే నీళ్లతో పంటలకు నీళ్లిచ్చారు. ఎస్‌ఆర్బీసీ, తెలుగు గంగ, గాలేరు నగరి, హంద్రీ-నీవా, తెలంగాణలో ఎస్ఎల్బీసీతో పాటు తెలంగాణలో అనేక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. సమైక్య రాష్ట్రం, నవ్యాంధ్రలో సాగునీటి ప్రాజెక్టులకు టీడీపీ ప్రాణం పోసింది. ప్రతి ఎకరాకు నీరు ఇచ్చేలా చూస్తున్నాం... నీటి భద్రత కల్పించాలని సంకల్పించాం. రాష్ట్రంలోని అన్ని జలాశయాలు నిండుగా ఉన్నాయి. ఒక్క సీజన్‌లో హంద్రీ-నీవా కాల్వను వెడల్పుచేసి సీమ చివరి ప్రాంతాలకు నీళ్లిచ్చాం. ఈ ఏడాదిలోనే వెలుగొండ, ఉత్తరాంధ్రలోని ప్రాజెక్టులను పూర్తి చేస్తాం. 2027 జూన్ నెలలో పోలవరం పూర్తిచేసి జాతికి అంకితం చేస్తాం. నదుల అనుసంధానం ద్వారా ప్రతి ఎకరాకు నీరిస్తాం. శ్రీకాకుళంలోని వంశధార నుంచి నెల్లూరులోని పెన్నా వరకు నదుల అనుసంధానం చేసి ఎవరికీ నష్టం లేకుండా రాష్ట్రాన్ని బాగు చేస్తాం. గత ప్రభుత్వంలో రూ.32 వేల కోట్ల విద్యుత్ ఛార్జీల భారం మోపారు. రూ.1.20లక్షల కోట్లు అప్పులు పెట్టారు. నేడు రూ.4,600 కోట్ల ట్రూప్ అఫ్ ఛార్జీలు వేస్తే వాటిని ప్రభుత్వమే భరిస్తోంది. భవిష్యత్ లో కరెంట్ ఛార్జీలు పెంచమని హామీ ఇచ్చాం..ఆ మాటను నిలబెట్టుకుంటాం. విద్యుత్ కొనుగోళ్ల ధరలను తగ్గిస్తున్నాం... తద్వారా ప్రజలపై విద్యుత్ భారాన్ని తగ్గించేలా కృషి చేస్తున్నాం. ఈ ఏడాది యూనిట్‌కు 29 పైసలు విద్యుత్ కొనుగోలు ధరను తగ్గించాం. భవిష్యత్తులో యూనిట్ పై కొనుగోలు ధరపై రూ.1.19 మేర తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నాం. దీని ద్వారా ప్రజలపై విద్యుత్‌భారం తగ్గించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు.

### ప్రాణమిచ్చే కార్యకర్తలు టీడీపీకే సొంతం

దేశంలో ఏ పార్టీకి లేనంతమంది కార్యకర్తలు టీడీపీకి ఉన్నారు. కోటి మంది కార్యకర్తలు పార్టీకి ఉన్నారు. కోటి కుటుంబాలు మన పార్టీకి ఉన్నాయి.. ఇది నా అదృష్టం.గొంతుమీద కత్తి పెట్టినా జై టీడీపీ, జై సీబీఎన్ అని నినదించిన కార్యకర్తలు టీడీపీకే సొంతం. నా జీవితంలో తెలుగు ప్రజలకు, టీడీపీ కుటుంబ సభ్యులకు రుణపడి ఉన్నాను. ప్రజలు ఓటేయాలన్నా, వారిని నడిపించాలన్నా కార్యకర్తలే ముందుండాలి. టీడీపీ కార్యకర్తలు, వారి త్యాగాలు, కష్టార్జితమే నేను సీఎం కావడానికి కారణం. నాకు ఎన్ని పనులున్నా పార్టీ విషయంలో అశ్రద్ధ చేయను. కార్యకర్తల సంక్షేమం కోసం పార్టీ పనిచేస్తోంది. చనిపోయిన కార్యకర్తల కుటుంబాలను ఆదుకుంటున్నాం. ప్రత్యేకంగా స్కూలు పెట్టి చదివిస్తున్నాం. కార్యకర్తలను గౌరవ ప్రదంగా చూసుకుంటున్నాం. కార్యకర్తలు ప్రమాదంలో చనిపోతే రూ.5లక్షల బీమాకల్పిస్తున్నాం. కార్యకర్తలను చూసుకునే బాధ్యత అధినేతగా నాపై ఉంది. నేను ముఖ్యమంత్రిగా,పార్టీ అధ్యక్షుడిగా ఉన్నా. ఇచ్చిన మేనిఫెస్టోను కుటుంబసభ్యులైన మీరు ఇంటింటికీ తీసుకెళ్లారు. వాటిని అమలు చేస్తూ సుపరిపాలన అందిస్తున్నాం. పాలనలో జవాబుదారీ తనం ముఖ్యం. నేను కార్యకర్తలకు జవాబుదారీగా ఉంటాను. మనందరం కలిసి ప్రజలకు జవాబుదారీగా ఉండాలి. ప్రభుత్వం సుదీర్ఘకాలం కొనసాగితేనే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుంది. కేంద్రంలో 3వసారి మోదీ ప్రధాని అయి దేశం సత్తా చాటారు. గుజరాత్‌లో 5సార్లు బీజేపీ గెలిచింది. దీన్నీ మనం ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్లాలని చంద్రబాబు పిలుపు ఇచ్చారు.

### జాతీయ స్థాయిలో కీలకంగా ఉన్నా... రాష్ట్రాభివృద్ధే ముఖ్యం

టీడీపీ జాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించింది. జాతీయ రాజకీయాల్లో కీలకంగా ఉన్నా... రాష్ట్రాభివృద్ధికే అధిక ప్రాధాన్యత ఇచ్చాం. యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వ ఏర్పాటులో నేను కన్వీనర్‌గా చేశాను. తరువాత వాజ్‌పేయ్ హయాంలో ఆరున్నరేళ్లు స్థిరమైన ప్రభుత్వం ఏర్పడేలా సహకరించాం. ప్రధాని నరేంద్రమోదీ రాష్ట్రానికి పూర్తిగా సహకరిస్తున్నారు... మన వైపు నుంచి మోదీకి అదే సహకారం అందిస్తున్నాం. దేశం బాగుండాలి, రాష్ట్రం ముందుండాలి, తెలుగుజాతి అన్నింటా ముందుండాలన్నదే నా కోరిక. రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉండాలి. అప్పుడే పెట్టుబడులు వస్తాయి, స్వర్ణాంధ్రను సాధిస్తాం. గత ఐదేళ్ల వైసీపీ పాలన తర్వాత రాష్ట్రం ఏమవుతుందోననే ఆందోళనతో ఉన్న వారికి 18నెలల్లో భరోసా కల్పించాం. తెలుగు జాతిలో ఆత్మ విశ్వాసం నింపాం. రాబోయే రోజుల్లో మరింత ముందుకు తీసుకెళ్తామని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు సహా మంత్రులు, ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.





# వైసీపీ పుట్టుకే ఫేక్..!



- క్రెడిట్ చోరీ అంటూ దొంగమాటలు, విషపు రాతలు
- క్రెడిట్ ఎవరిదో... క్రెడిబులిటీ ఎవరికుందో ప్రజలకు తెలుసు
- అభివృద్ధి ఆలోచనే చేయలేనివాళ్లు నేడు క్రెడిట్ కోసం పాకులాడుతున్నారు
- మూడు ముక్కలాటతో మూడు ప్రాంతాల్లోనూ దెబ్బతిన్నారు
- పొలిటికల్ రౌడీలు తయారయ్యారు
- రాజకీయ ముసుగులో నేరాలు చేస్తున్నారు
- పిన్నమ్మ తాళి తెంచినా కాపాడేవారిని ఏమనాలి?
- నాడు నా ఇంటిగేటుకు కట్టిన తాళ్లే... వాళ్ల పాలిట రాజకీయ ఉరితాళ్లు అయ్యాయి
- పల్నాడులో ఫ్యాక్షనిజం చేయనివ్వం... అణిచేస్తాం
- ఎన్టీఆర్ వర్ధంతి సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి-సంక్షేమ కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి... ఇప్పుడు ఆ క్రెడిట్‌ను దక్కించుకునేందుకు కొందరు తయారయ్యారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తప్పుబట్టారు. ఆదివారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా గత కొంత కాలంగా క్రెడిట్ చోరీ అంటూ చేస్తున్న విమర్శలకు గట్టిగా సమాధానం చెప్పారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... రాజకీయాల్లో కొందరు కుట్రలు కుతంత్రాలు చేస్తూనే ఉంటారు.. వాటిని ఎదుర్కోవడానికి... దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడానికి నేతలు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు. 18 నెలల్లో రకరకాల కుట్రలు పన్నారు. వైసీపీ పుట్టుకే ఫేక్..ఒక పార్టీ అవినీతి సొమ్ముతో పేపరు పెట్టుకుంది. అటువంటి పార్టీతో పోరాడాల్సి రావడం మన దౌర్భాగ్యం. క్రెడిట్ చోరీ అని కొన్ని వార్తలు రాస్తున్నారు. అదే పనిగా దుష్ప్రచారం చేస్తున్నారు. కాకినాడలో ఏఎమ్ గ్రీన్ 10 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతోంది. అందులో తామే ఏదో చేసేశామని క్రెడిట్ దక్కించుకునే ప్రయత్నం చేయడమే కాకుండా... మనపై క్రెడిట్ చోరీ అని రాస్తున్నారు. ఇదే కాకుండా... చాలా విషయాల్లో ఇలాగే వ్యవహరిస్తున్నారు. కియాతో సంబంధం లేకున్నా... ఆ పరిశ్రమను కూడా తామే తెచ్చామని గతంలో చెప్పుకున్నారు. ఇప్పుడు మళ్లీ అలాంటి బాగోతమే మొదలు పెట్టారు. భోగాపురం విమానాశ్రయానికి 2,500 ఎకరాలు భూ సేకరణ మనమే చేశాం. ఎప్పుడో అయిపోవాల్సిన ప్రాజెక్టును 5 ఏళ్ల పాటు మూలన పడేశారు. మొదటిసారి సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం. దీన్ని కూడా తమ ఘనతగా చెప్పుకుంటున్నారు. మనం చేసిన పనులకు వాళ్లు క్రెడిట్ చోరీ చేస్తూ... తిరిగి మన పైనే క్రెడిట్ చోరీ అని దుష్ప్రచారం చేస్తున్నారు. క్రెడిట్ చోరీ అని వాళ్లు గింజుకున్నా, సైబరాబాద్, కియా, గూగుల్, భోగాపురం, గ్రీన్ ఎనర్జీ వంటి వన్నీ తెలుగుదేశం పార్టీలో తెచ్చినవే. వాళ్లకు వేరే అంశాల్లో క్రెడిట్ ఉంది... శాండ్, వైన్, మైన్, డ్రగ్స్, గంజాయితో దోపిడీ... ఇదీ వాళ్ల క్రెడిట్. భూములను లాక్కోడవం వాళ్ల క్రెడిట్. ప్రజల ఆస్తులపై వాళ్ల ఫొటోలు వేసుకోవడం వాళ్ల క్రెడిట్. సర్వే రాళ్లపై రూ.700 కోట్లు ఖర్చు చేసి బొమ్మలు వేసుకోవడం వాళ్ల క్రెడిట్. ఉద్యోగులను ఇబ్బందులు పెట్టడం వాళ్ల క్రెడిట్. పిన్నమ్మ తాళ్లు తెంచిన నేరస్థులను కాపాడుతున్న పార్టీని ఏమనాలి? వారు కూడా మనల్ని విమర్శిస్తున్నారని చంద్రబాబు మండిపడ్డారు.

### అమరావతిని నాశనం చేసి.. మూడు ముక్కలాట

రాజధాని అమరావతిని శ్మశానం, ఏడారి అని మాట్లాడారు. 3 రాజధానుల పేరుతో మూడు ముక్కలాటాడారు. సీఎం ఎక్కడుంటే అదే రాజధాని అంట... ఈయన బెంగళూరులో ఉంటే బెంగళూరు రాజధాని... ఇడుపులపాయలో ఉంటే ఇడుపులపాయ రాజధానా? పార్టీ నడిపే వ్యక్తి ఇలాగేనా మాట్లాడేది? 5 ఏళ్ల పాటు రాజధాని అంటే ఏదో చెప్పుకోలేని పరిస్థితి ఉండేది. రాష్ట్ర ప్రజలు చాలా అవమానాలకు గురయ్యారు. 3 రాజధానులు అని చెప్పారు... 3 ప్రాంతాల్లో కూడా ఎన్డీయే అభ్యర్థులు అఖండ మెజారిటీతో గెలిచారు. ఏపీ రాజధాని అమరావతే అని గర్వంగా, కాలర్ ఎగరేసి చెప్పుకుందాం. దేవతల రాజధాని అమరావతి... ప్రజా రాజధాని అమరావతి. అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తాం. విశాఖను నెంబర్ వన్ సిటీ చేస్తాం. తిరుపతి మెగా సిటీగా అవతరిస్తుంది. సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననానికి పాల్పడితే పట్టుకొచ్చి బట్టలూడదీస్తాం. తప్పు చేస్తే వదిలిపెట్టం... మంచి చేస్తే ఎవరి జోలికి రాను. రాజకీయ ముసుగులో ఘోరాలు చేస్తే ఊరుకోబోనని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.


### పల్నాడులో ఫ్యాక్షన్ రాజకీయాలు సహించం

ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడే ఫ్యాక్షన్ రాజకీయాలను టీడీపీ అంతం చేసింది. రాష్ట్రాన్ని మావోయిస్టులు ఇబ్బందులు పెట్టాలని చూస్తే రాజీ లేకుండా పని చేశాం. నాపై దాడి చేసినా భయపడలేదు... వెనకాడలేదు. రౌడీలు రోడ్డు మీదకు వస్తే రాష్ట్రంలో చోటు లేదని చెప్పాం. మత సామరస్యాన్ని కాపాడాం. మత విద్వేషాలు లేకుండా చేశాం. ఇప్పుడు రాష్ట్రంలో కొంతమంది పొలిటికల్ రౌడీలు తయారయ్యారు. నేరస్థులే రాజకీయ పార్టీలు నడుపుతున్నారు. బాబాయిని చంపి రాజకీయం చేసినట్టు... రాష్ట్రంలో నేరాలు చేయాలని చూస్తున్నారు. ప్రజలు ఒకసారే మోసపోతారు. ఇక్కడున్నది ఎన్డీయే ప్రభుత్వం... నడిపించేది సీబీఎన్. పల్నాడులో మొన్న ఒక గొడవ జరిగితే అక్కడ రెచ్చగొడుతున్నారు. గిల్లిగజ్జాలు పెట్టుకుంటే మర్యాదగా ఉండదు. నా దగ్గర తోక తిప్పలేరు. సీమలో ముఠాలను అంతం చేసిన పార్టీ టీడీపీ. పల్నాడులో కూడా పూర్తి ప్రక్షాళన చేసి హింస లేని శాంతియుత ప్రాంతంగా మార్చుతాం. నేను గతంలో పల్నాడు ప్రాంతానికి వెళ్తుంటే తాళ్లుకట్టి నా ఇంటి గేట్లు మూశారు. ఆ తాళ్లే వారికి రాజకీయంగా ఉరితాళ్లు అవుతాయని చెప్పా. ఇప్పుడు అలాగే జరిగింది. కక్షతీర్చుకోవడానికి రాజకీయాల్లోకి రాలేదు. తెలుగుజాతిని బాగు చేయడానికి వచ్చాను. నాడు ఎన్టీఆర్, నేడు నాది ఒకటే లక్ష్యం. తప్పుడు రాజకీయాలు కాదు.. ప్రజా రాజకీయాలు చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.



## ఏపీలో లక్షమంది 'క్వాంటం' నిపుణుల తయారీ లక్ష్యం

- అడ్వాన్స్‌డ్ క్వాంటం స్కిల్లింగ్ కోర్సుకు 50 వేల మంది నమోదు
- ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం



అమరావతి (చైతన్యరథం): అడ్వాన్స్‌డ్ క్వాంటం స్కిల్లింగ్ కోర్సుకు అనూహ్య స్పందన వస్తుండటంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకూ ఈ కోర్సు నేర్చుకునేందుకు గానూ 50 వేల మంది నమోదు చేసుకోవటంపై సీఎం ఎక్స్ వేదికగా స్పందించారు. ఏపీలో లక్ష మంది క్వాంటం నిపుణుల్ని తయారు చేసేలా సంకల్పం తీసుకున్నామని పేర్కొన్నారు. ఐఐటీ మద్రాస్, ఐబీఎం రీసెర్చ్ కేంద్రం ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఎన్‌పీటీఈఎల్ సంయుక్తంగా నిర్వహిస్తున్న అడ్వాన్స్‌డ్ క్వాంటం స్కిల్లింగ్ కోర్సు నేర్చుకునేందుకు ఇంత పెద్ద సంఖ్యలో నమోదు కావటం ఆనందాన్ని ఇస్తోందని సీఎం స్పష్టం చేశారు. అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన లక్ష మంది అత్యుత్తమ క్వాంటం కంప్యూటింగ్ నిపుణుల్ని తయారు చేయాలన్న లక్ష్యాన్ని ఇది సాకారం చేస్తోందని సీఎం స్పష్టం చేశారు. ఇది క్వాంటం రంగంలో దీర్ఘకాలిక పెట్టుబడులు, ఆవిష్కరణలు, పరిశోధనలకు ఏపీని గమ్యస్థానంగా మారుస్తుందని ఆయన ఆకాంక్షించారు. క్వాంటం కంప్యూటింగ్ స్కిల్లింగ్ కోర్సులో బంగారు, వెండి పతకాలు సాధించే నిపుణులను స్వయంగా సత్కరించేందుకు ఎదురు చూస్తుంటానని స్పష్టం చేశారు. భవిష్యత్తులో క్వాంటం రంగంలో వారే గ్లోబల్ లీడర్లుగా ఎదిగేందుకు ఆస్కారముందని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు.

## దావోస్ బయలుదేరిన సీఎం చంద్రబాబు

### - మంత్రి లోకేష్ కూడా

అమరావతి (చైతన్యరథం): ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రులు, అధికారుల బృందం దావోస్ బయలుదేరింది. ఇందుకోసం ఆదివారం రాత్రి గన్నవరం నుంచి ఢిల్లీకి బయలుదేరిన సీఎం చంద్రబాబు వెంట దావోస్ బృందంలో మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్ కూడా ఉన్నారు. ఢిల్లీలో రాత్రి 1.45 గంటలకు బయల్దేరి సోమవారం ఉదయం భారత కాలమానం ప్రకారం 11 గంటలకు సీఎం చంద్రబాబు జ్యూరిచ్‌కు చేరుకుంటారు. మధ్యాహ్నం 2.30 గంటలకు జ్యూరిచ్‌లోని స్విట్జర్లాండ్ భారతీయ రాయబారి మృదుల్ కుమార్.. ముఖ్యమంత్రి చంద్రబాబుతో మర్యాద పూర్వకంగా భేటీ అవుతారు. అనంతరం సీఎంతో సమావేశం కానున్న ఎరోస్ ఇన్నోవేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ కిషోర్ లుల్లా, సహ అధ్యక్షులు రిథిమా లుల్లా, స్వనీత్ సింగ్. సాయంత్రం 4 గంటలకు భారత ఎంబసీ ఆధ్వర్యంలో జ్యూరిచ్‌లో నిర్వహించే తెలుగు డయాస్పోరా సమావేశంలో సీఎం పాల్గొని తెలుగువారిని ఉద్దేశించి మాట్లాడతారు. డయాస్పోరా సమావేశం అనంతరం జ్యూరిచ్ నుంచి రోడ్డు మార్గాన దావోస్‌కు సీఎం చంద్రబాబు బయలుదేరతారు. దావోస్‌లో తొలిరోజు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఆర్థిక పర్యాటక విభాగాల మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రితో వివిధ దేశాల ప్రతినిధులతో జరిగే సమావేశంలో పాల్గొంటారు. అనంతరం టాటాసన్స్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్‌తో ముఖ్యమంత్రి భేటీ అవుతారు.

చైతన్యరథం



# ఎన్టీఆర్‌కు మంత్రి లోకేష్ ఘననివాళులు



హైదరాబాద్ (చైతన్యరథం): ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్‌లో ఏపీ విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ఘనంగా నివాళలర్పించారు. ఆయన సమాధిపై పూలమాలలు ఉంచి అంజలి ఘటించారు. మంత్రి లోకేష్‌తో పాటు పెద్ద ఎత్తున టీడీపీ నేతలు, అభిమానులు తరలివచ్చారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘాట్‌ను పూలతో అందంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ సినీ, రాజకీయ జీవిత విశేషాలతో చిత్ర ప్రదర్శనను ఏర్పాటు చేశారు.


















# ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా మెగా రక్తదాన శిబిరం



మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. రక్తదానం చేసిన అభిమానులు, కార్యకర్తలకు సర్టిఫికెట్లు అందించారు. కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# సూర్యచంద్రులున్నంత వరకూ సజీవంగానే ఎన్టీఆర్

- నందమూరి బాలకృష్ణ నివాళి



హైదరాబాద్ (చైతన్యరథం): ఎన్టీఆర్‌కు మరణం లేదని.. సూర్య చంద్రులు ఉన్నంత వరకూ ఆయన తెలుగుజాతి గుండెల్లో సజీవంగా ఉంటారని ఆయన తనయుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఉద్ఘాటించారు. సినీ, రాజకీయ రంగాల్లో ఎన్టీఆర్ తనదైన ముద్ర వేశారన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లోని ఘాట్ వద్ద కుటుంబసభ్యులతో కలిసి ఆయన నివాళులర్పించారు. ఏపీ సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి, నందమూరి రామకృష్ణ, నందమూరి సుహాసిని, తదితరులు ఎన్టీఆర్‌కు నివాళులర్పించి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ ఎన్టీఆర్ సినీ, రాజకీయ ప్రస్థానాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. మహానుభావులు కావాలంటే ఎంతో శ్రమ, దీక్ష అవసరం.. అవి ఎన్టీఆర్లో ఉండేవి. సూర్యచంద్రులు ఉన్నన్నాళ్లూ ఆయన బతికే ఉంటారు. సినిమాల్లో ఎవరూ చేయని పాత్రలు ఎన్టీఆర్ చేశారు. ప్రతిపాత్రలోనూ పరకాయ ప్రవేశంతో నటనలో ఎన్నో ప్రయోగాలు చేశారు. టీడీపీని స్థాపించి తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చి సంచలనం సృష్టించారు. కొంతమందికే పరిమితమైన రాజకీయ రంగాన్ని అందరికీ చేర్చారు. బడుగు, బలహీన వర్గాలకు చేయూత అందించారు. నేను తెలుగువాడినని ప్రతి ఒక్కరూ గర్వించేలా చేశారు.

పేదల ఆకలి బాధ తెలిసిన నాయకుడు ఆయన. అప్పట్లో ఎన్టీఆర్ తీసుకొచ్చిన పథకాలు.. ఇప్పుడు దేశ వ్యాప్తంగా అమలవుతున్నాయి. ప్రజల వద్దకు పాలనను చేరువ చేశారు. తెలుగు గంగ, గాలేరు నగరిలాంటి ప్రాజెక్టులు తీసుకొచ్చారు. ఆయన స్ఫూర్తిని టీడీపీ కొనసాగిస్తోందనిబాలకృష్ణ అన్నారు. నందమూరి రామకృష్ణ మాట్లాడుతూ తెలుగు వారి గుండెచప్పుడు, కళామతల్లి ముద్దుబిడ్డ ఎన్టీఆర్ అని కొనియాడారు. సినీ, రాజకీయ రంగాల్లో ఆయన ఎన్నో సేవలు అందించారన్నారు. తెలుగుజాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటారని చెప్పారు.

# తెలుగుజాతి ఆత్మగౌరవ పతాకం ఎన్టీఆర్

- టీడీపీ అంటే నమ్మకం, ధైర్యం
- దానికి పునాది వేసింది ఎన్టీఆర్
- ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళుతున్న చంద్రబాబు
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఉద్ఘాటన
- ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా కేంద్ర కార్యాలయంలో ఘన నివాళులు




అమరావతి (చైతన్యరథం): తెలుగు జాతి ఆత్మగౌరవ పతాకం దివంగత ఎన్టీఆర్ అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. మహానాయకుడు నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) వర్ధంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం "తెలుగు తేజోమూర్తికి నివాళులు" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి పల్లా శ్రీనివాసరావు పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేంద్ర కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని కూడా ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఎన్టీఆర్‌కు తమ సేవా నివాళులు అర్పించారు. రక్తదానం చేసిన ప్రతి కార్యకర్తను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించి, సర్టిఫికెట్లు అందజేశారు.

అనంతరం పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ... ఎన్టీఆర్ తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానాయకుడు అని కొనియాడారు.తెలుగువారికి ఆత్మవిశ్వాసం, రాజకీయ చైతన్యం ఇచ్చిన నాయకుడు ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. తెలుగుదేశంపార్టీలో ఉన్నామంటే ఒక ధైర్యం, ఒక నమ్మకం.. ఆ నమ్మకానికి పునాది వేసింది ఎన్టీఆరేనని స్పష్టం చేశారు.

తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని దశదిశలా వ్యాప్తి చేయాలనే లక్ష్యంతో ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని గుర్తు చేశారు. పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చి, సంక్షేమం, అభివృద్ధి అంటే ఏమిటో దేశానికి చూపించిన నాయకుడు ఎన్టీఆర్ అన్నారు.ఢిల్లీ పెద్దలను వణికించిన ధైర్యశాలి ఎన్టీఆర్ అని కొనియాడారు.

రెండు రూపాయల కిలో బియ్యం పథకం ద్వారా పేదవాడి కడుపు నింపిన నాయకుడు ఎన్టీఆర్ అని, కూడు-గుడ్డ-నీడను పేదలకు హక్కుగా అందించిన మహానుభావుడని అన్నారు. స్త్రీలకు ఆస్తి హక్కు కల్పించి సామాజిక విప్లవానికి నాంది పలికిన నాయకుడు ఎన్టీఆర్ అని, బడుగు బలహీన వర్గాలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించి రాజకీయ చైతన్యం తెచ్చిన గొప్ప నేతగా ఎన్టీఆర్‌ను గుర్తు చేశారు.

రాజకీయ, సామాజిక, సంక్షేమ రంగాల్లో ఎన్టీఆర్ తీసుకొచ్చిన సంస్కరణలు పేదల జీవితాలను మార్చాయని తెలిపారు. గురుకుల పాఠశాలల స్థాపనతో విద్యలో సమానత్వానికి దారి చూపిన నాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు. పేదవాడికి రాజకీయ భిక్ష కాదు - రాజకీయ హక్కు కల్పించిన నాయకుడు ఎన్టీఆర్ అని స్పష్టం చేశారు.

ఎన్టీఆర్ తర్వాత రాష్ట్ర పాలక పగ్గాలు చేపట్టిన నారా చంద్రబాబు నాయుడు తనదైన మార్క్ పాలనతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపారని పల్లా శ్రీనివాసరావు తెలిపారు. ఐటి రంగంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను దేశానికే మార్గదర్శకంగా నిలిపిన ఘనత చంద్రబాబు నాయుడిదేనని అన్నారు. నేడు నవ్యాంధ్ర రాజధాని అమరావతి నిర్మాణాన్ని వేగవంతం చేస్తూ, ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమాన్ని సమతుల్యంగా ముందుకు తీసుకెళుతున్నారని ప్రశంసించారు.

పేదవాడికి కేవలం సంక్షేమ పథకాలు అందించడమే కాకుండా, ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేసి మరికొందరికి ఉపాధి కల్పించే స్థాయికి తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఎన్టీఆర్ ఆశయాలను భుజాలపై వేసుకుని చంద్రబాబు నాయుడు రాష్ట్రాభివృద్ధి బాటలో ముందుకు సాగుతున్నారని స్పష్టం చేశారు.

అలాగే, ఎన్టీఆర్-చంద్రబాబు రాజకీయ వారసత్వ బాటలో ముందుకు సాగుతున్న మంత్రి నారా లోకేష్ యువతరానికి స్పష్టమైన విజన్‌తో నాయకత్వం అందిస్తున్నారని అన్నారు. ఐటి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సెంటర్ల స్థాపన ద్వారా రాష్ట్రాన్ని భవిష్యత్ దిశగా తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. ఇతర పార్టీల్లో నాయకత్వంపై సందేహాలు ఉన్నా, తెలుగుదేశం పార్టీలో ఆ ప్రశ్నకు ఆస్కారం లేదని స్పష్టం చేశారు.

తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పార్టీ అని, పసుపు సైనికులు ఐదేళ్ల వైసీపీ పాలనలో ఎన్నో అవమానాలు, కష్టాలు భరించినా పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో వారిత్యాగాలు అమూల్యమని పల్లా శ్రీనివాసరావు కొనియాడారు. ఏ కార్యకర్తకు "మాకు అండ లేదు" అనే భావన రాకూడదని, ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు.

ఎన్టీఆర్ ఆశయాలను ఆచరణలో కొనసాగిస్తూ, చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి శిఖరాలకు తీసుకెళ్లడమే తెలుగుదేశం పార్టీ కర్తవ్యమని పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

## మంత్రి లోకేష్ జన్మదినం సందర్భంగా
# మెగా ఆర్ట్ ఎగ్జిబిషన్

విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు (జనవరి 23) సందర్భంగా విద్యార్థిని జీఎన్ సాయిశ్రీ చిత్రీకరించిన 100 చిత్రాలతో మెగా ఆర్ట్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి.. నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలుపుతూ కొన్ని చిత్రాలను విడుదల చేశారు.




# ఎన్ఆర్ఐ టీడీపీ గల్ఫ్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి




మహానటుడిగా, ప్రజానాయకుడిగా ఒకే జీవితంలో రెండు చరిత్రలు సృష్టించిన శకపురుషుడు ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను ఆదివారం ఎన్ఆర్ఐ టీడీపీ గల్ఫ్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ప్రజాహిత పాలనకు, సంక్షేమ పథకాలకు ఆద్యుడిగా... తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకగా... జాతీయ రాజకీయాలకు సరికొత్త దిశానిర్దేశం చేసిన ఎన్టీఆర్ 30 వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి ఎన్ఆర్ఐ తెలుగుదేశం గల్ఫ్ కౌన్సిల్ సభ్య దేశాలు సౌదీ, బహ్రెయిన్, కువైట్, కతార్, ఒమాన్, యూఏఈ కార్యవర్గ సభ్యులు, తెలుగుదేశం అభిమానులు, కార్యకర్తలు అందరూ పాల్గొని ఘన నివాళులు అర్పించారు. రాజకీయాల్లో మహిళల, బడుగు వర్గాల ప్రాతినిధ్యాన్ని పెంచేందుకు, అట్టడుగు వర్గాలకు సంక్షేమాన్ని అందించేందుకు... మహిళలకు ఆస్తి హక్కు, బీసీలకు రిజర్వేషన్లు, రెండు రూపాయలకే కిలో బియ్యం వంటి పథకాలతో సమసమాజ స్థాపనకు బాటలు వేసిన ఎన్టీఆర్ ఆశయ సాధనకు మనందరం కృషిచేద్దామని ఎన్ఆర్ఐ తెలుగుదేశం గల్ఫ్ కౌన్సిల్ ప్రెసిడెంట్ రాధాకృష్ణ రావి పార్టీ శ్రేణులకు పిలుపు ఇచ్చారు.

# తెలుగుదేశం ఫోరం సింగపూర్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి



సింగపూర్ (చైతన్యరథం): తెలుగుదేశం ఫోరం సింగపూర్ ఆధ్వర్యంలో, తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీక అయిన దివంగత నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లోని రాయచోటి, ఒంగోలు, రాజాం ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సింగపూర్‌లోని సరిగమ గ్రాండ్ రెస్టారెంట్ అండ్ బిస్ట్రోలో ఏర్పాటు చేసిన స్మరణ కార్యక్రమంలో తెలుగుదేశం ఫోరం సింగపూర్ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి సరిగమ గ్రాండ్ రెస్టారెంట్, బిస్ట్రో నిర్వాహకులు ఆతిథ్య విందును ఏర్పాటు చేసి తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారు.

# దుబాయ్‌లో ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి

దుబాయ్ (చైతన్యరథం): దుబాయ్‌లోని ఎన్ఆర్ఐ తెలుగుదేశం పార్టీ (టీడీపీ) సభ్యులు, తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 30వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఆర్ఐ టీడీపీ నాయకులు మాట్లాడుతూ, ఎన్టీఆర్ చేసిన సేవలు తెలుగు ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోతాయని తెలిపారు. రాజకీయాలతో పాటు కళారంగంలోనూ అపూర్వమైన ఖ్యాతిని సాధించిన ఎన్టీఆర్, తెలుగు ప్రజల్లో ఆత్మగౌరవ భావనను రగిలించిన మహానేత అని కొనియాడారు. అలాగే పేదల సంక్షేమం, మహిళల అభ్యున్నతి, గ్రామీణాభివృద్ధి కోసం ఎన్టీఆర్ అమలు చేసిన పథకాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లే బాధ్యత ప్రతి తెలుగువాడిపై ఉందని ఈ సందర్భంగా సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దుబాయ్‌లో నివసిస్తున్న పలువురు ఎన్ఆర్ఐ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని, ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళులు అర్పించారు.



# తెలుగునేలపై చిరస్మరణీయుడు ఎన్టీఆర్

### - మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి



బనగానపల్లె (చైతన్యరథం): తెలుగు నేల, ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని రోడ్లు,భవనాలశాఖ మంత్రి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అన్నారు. ఎన్టీఆర్ పరమపదించి 30 ఏళ్లు గడిచినా ఆయన జ్ఞాపకాలు, సేవలు తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయన్నారు. తెలుగువారి ఆత్మగౌరవం కోసమే ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారు. ప్రజలే దేవుళ్ళు.. సమాజమే దేవాలయం అన్న నినాదంతో బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచారు. నిరుపేదలకు సంక్షేమ పథకాలను చేరువచేసి వారి పురోగతికి పాటుపడిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్. తెలుగువారి అస్తిత్వానికి ప్రతీక అన్న ఎన్టీఆర్. ఎన్టీఆర్ భౌతికంగా మన మధ్య లేనప్పటికీ.. తెలుగు జాతి ఉన్నంతకాలం ప్రజల మనసుల్లో శాశ్వతంగా బ్రతికే ఉంటారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో, ఆయన ఆశయాల సాధన మేరకు, సీఎం చంద్రబాబు నాయకత్వంలో పనిచేస్తున్నాం. ఎన్టీఆర్ 30 వ వర్ధంతి.. సందర్భంగా నంద్యాల జిల్లా బనగానపల్లెలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసాం. ఆ మహనీయుడికి నివాళిగా రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు. ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడే గొప్పదనం ఒక్క రక్తదానానికే దక్కు తుంది. మనం చేసే రక్తదానం ఎంద రికో ప్రాణం పోస్తుంది. రక్తదానాన్ని సామాజిక బాధ్యతగా తీసుకుని బ్లడ్ డొనేట్ చేసేందుకు యువత ముందుకు రావాలి. రక్తదానం ద్వారా ఆరోగ్యంగా ఉండటంతోపాటు.. మరొకరి జీవితాన్ని నిలబెట్టామనే ఆత్మసంతృప్తి ఉంటుంది. రక్తదానంపై ప్రజల్లో ఉన్న అపోహలను రూపుమాపి మరింత అవగాహన కల్పించాల్సిన బాధ్యత యువతపై ఉందని మంత్రి జనార్దన్‌రెడ్డి అన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్ట్ నాటి మొక్కు...
# నేడు బండ్ల గణేష్ 'సంకల్ప యాత్ర' ప్రారంభం

### - షాద్‌నగర్ నుంచి తిరుమలకు పాదయాత్ర



హైదరాబాద్ (చైతన్యరథం): సినీ నిర్మాత బండ్ల గణేష్ తిరుమలకు పాదయాత్ర చేపట్టనున్నారు. వైసీపీ హయాంలో అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత ఏపీ సీఎం చంద్రబాబు ను అక్రమంగా అరెస్ట్ చేసిన సమయంలో మొక్కుకున్న మొక్కును తీర్చుకుంటానని ఆయన తెలిపారు. ఈనెల 19న ఉదయం 9 గంటలకు షాద్‌నగర్‌లోని తన నివాసం నుంచి 'సంకల్ప యాత్ర' ప్రారంభిస్తానని బండ్ల గణేష్ వెల్లడించారు. మన నాయకుడు, దేశం గర్వించే దార్శనికుడు చంద్రబాబు పై వేసిన అభాండాలు తొలగిపోవాలని.. జైలు నుంచి ఆయన బయటకు రావాలని సుప్రీంకోర్టు గడపపై నిలుచుని శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థించా. నా గడప నుంచి నీ కొండ దాకా పాదయాత్ర చేస్తానని మొక్కుకున్నా. ప్రతి తెలుగువాడి ప్రార్థనలతో చంద్రబాబు మళ్లీ అఖండ విజయంతో పూర్వ వైభవాన్ని సాధించుకున్నారు. ఇటీవలే కేసులన్నీ కొట్టేశారు. దీంతో నా మనసు కుదుటపడింది. నా కుటుంబం మొక్కు గుర్తు తెచ్చుకుంది. అందుకే అమ్మానాన్నల ఆశీర్వాదాలతో షాద్‌నగర్‌లోని మా ఇంటి గడప ముందు కొబ్బరికాయ కొట్టి పాదయాత్ర ప్రారంభిస్తాను. ఆ శ్రీనివాసుని అనుగ్రహంతో కొండకు చేరి దర్శనం చేసుకుంటాను. ఇది రాజకీయ యాత్ర కాదు. నా మనోవేదన తీర్చిన, నా కోరిక నెరవేర్చిన, నా మాట ఆలకించిన ఆ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వరస్వామికి నా మొక్కుబడి చెల్లింపు" అని బండ్ల గణేష్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

చైతన్యరథం

# వైసీపీ హయాంలో రక్తం పారితే..
# పల్నాడులో నేడు నీళ్లు పారుతున్నాయి

- వ్యక్తిగత ఘర్షణకు రాజకీయ రంగు పులిమే కుట్ర
- ప్రజలు బుద్ధిచెప్పి 11 సీట్లకే పరిమితం చేసినా తీరుమారని వైసీపీ
- ప్రశాంత పల్నాడుకు సీఎం చంద్రబాబు చర్యలు
- భంగం కలిగించేవారిని ఉపేక్షించేది లేదు
- పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్



అమరావతి (చైతన్యరథం): పల్నాడు ప్రాంతంలో వైసీపీ హయాంలో రక్తం ఏరులై పారితే కూటమి ప్రభుత్వ హయాంలో పంట భూములకు నీళ్లు పారుతున్నాయని పల్నాడు జిల్లా ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన ఘర్షణకు రాజకీయ రంగు పులిమి తెలుగుదేశం పార్టీపై బురద చల్లేందుకు వైసీపీ నేతలు కుట్రలు చేస్తున్నారని మండి పడ్డారు. చంద్రబాబు నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీకి జగన్ నేతృత్వంలోని వైసీపీకి మధ్య ఉన్న తేడా ప్రజలకు బాగా తెలుసని అన్నారు. అరాచకాలతో గందరగోళం చేసే పార్టీ వైసీపీ అని ఆరోపించారు. కానీ టీడీపీ అలా కాదన్నారు. గ్రామాల అభివృద్దే ధ్యేయంగా పని చేసే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని స్పష్టం చేశారు. కుట్రపూరిత రాజకీయాలకు పాల్పడుతున్నందుకే ఆ పార్టీని ప్రజలు 11సీట్లకు పరిమితం చేశారన్నారు. అయినా కూడా వైసీపీకి బుద్ధి రాలేదని విమర్శించారు. పల్నాడు ఫ్యాక్షన్, హత్యా రాజకీయాలపై వైసీపీ నేతలు చేస్తున్న అసత్య ప్రచారాన్ని ఖండిస్తూ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అమరావతిలోని క్యాంప్ కార్యాలయం నుంచి ఆదివారం ఒక వీడియో విడుదల చేశారు.

ఐదేళ్ల వైసీపీ పాలఅనలో ఫ్యాక్షన్, అక్రమ మైనింగ్‌లతో పల్నాడు ప్రాంతం వల్లకాడు అయ్యిందని మంత్రి గొట్టిపాటి విమర్శించారు. గురజాల నియోజకవర్గం, మాచవరం మండలంలోని పిన్నెల్లి గ్రామానికి చెందిన 300 మంది ఊరు వదిలి భయంతో పారిపోయారని అన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో పిన్నెల్లి గ్రామంలోనే 12 మందిని చంపేశారని, అందులో ఎస్సీ, బీసీలు కూడా ఉన్నారని మంత్రి గొట్టిపాటి ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ మైనింగ్ తో ఏర్పడిన గుంటల్లో పడి ఏడెనిమిది మంది చనిపోయినా పట్టించుకున్న వాళ్లు లేరని విమర్శించారు.

వైసీపీ ఐదేళ్ల పాలనలో టీడీపీ నేతలు,కార్యకర్తలపై జరిగిన దాడులు, హత్యా రాజకీయాలు, పల్నాడు ప్రాంతంలో చేసిన గందరగోళాలు అందరికీ తెలుసని మంత్రి గొట్టిపాటి చెప్పారు. బాధితులను పరామర్శించడానికి చంద్రబాబు నాయుడు పల్నాడుకు వెళ్తే అడ్డుకునే ప్రయత్నం చేసిన విషయాన్ని కూడా మంత్రి గొట్టిపాటి ఈ సందర్భంగా గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత గతంలో ఊరు విడిచి వెళ్లిన వాళ్లందరు తిరిగి ఊళ్లకు వస్తున్నారని వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత పల్నాడు ప్రాంత రైతుల వ్యవసాయ భూములకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సాగునీటి సరఫరా చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి తెలిపారు. టీడీపీ, చంద్రబాబు ఎలాంటి వారో అందరికీ తెలుసని ఈ విషయాలు కూడా అదే స్పష్టం చేస్తున్నాయన్నారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా పని చేయాలని మొదటి నుంచి సీఎం చంద్రబాబు చెబుతుంటారని మంత్రి గొట్టిపాటి తెలిపారు. ప్రజలందరూ సుఖ, శాంతులతో ఉండాలన్న ఏకైక ధ్యేయంతో., గత 40 సంవత్సరాలుగా చంద్రబాబు పని చేస్తున్నారన్నారు.

### అక్రమ సంపాదన నుంచి పుట్టిందే వైసీపీ...

జగన్ అధికారం చేపట్టిన తరువాత నుంచి పల్నాడుతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఏ విధంగా హత్యా రాజయాలు జరిగాయో ప్రజలు కూడా గమనించాలని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు.

టీడీపీ నేతలపై దాడులు చేయడమే కాకుండా చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు బనాయించి జైలుకు కూడా పంపారన్నారు. అక్రమంగా సంపాదించిన సొమ్ములతో వైసీపీ పార్టీని పెట్టారని మంత్రి ఆరోపిం చారు. తెలుగోడి ఆత్మ గౌరవం కోసం పుట్టిందే తెలుగుదేశంపార్టీ అన్నారు. ప్రజలు 11 సీట్లు ఇచ్చినా ఇంకా వైసీపీ నేతలకు సిగ్గురాలేదని మంత్రి గొట్టిపాటి విమర్శించారు.గ్రామాల్లో జరిగిన హత్యలకు రాజకీయ రంగుపూసి,ఎవరు చనిపోతారా.. రచ్చ చేసి లబ్ధి పొందుదామని వైసీపీ నేతలు ప్రయత్నిస్తున్నారని మంత్రి మండిపడ్డారు. వైసీపీ నేతల అనైతిక చర్యలను ప్రజలు కూడా ఖండించాలని మంత్రి గొట్టిపాటి కోరారు.

### ఫ్యాక్షన్ లేని పల్నాడుకు కృషి..

రాష్ట్రంలో హత్యా రాజకీయాలు, ఫ్యాక్షన్ గొడవలు ఎక్కడ జరిగినా అచి వేసింది చంద్రబాబు నాయుడు ఒక్కరే అని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పల్నాడు ప్రాంతం ఎంతో ప్రశాంతంగా ఉందన్నారు. ఈ ప్రశాంతతను భగ్నం చేయడానికి వైసీపీ నేతలు ప్రయత్నిస్తే చూస్తూ ఉపేక్షించబోమని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో ఎక్కడ హత్యా రాజకీయాలు జరిగినా కూటమి ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుంటుందన్నారు. ప్రశాంత వాతావరణంలో ప్రతి రైతు కుటుంబంలోనూ ఒక ఉద్యోగం ఉండాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని తెలిపారు. ఫ్యాక్షన్ గొడవల పట్ల పోలీస్ శాఖ కూడా కఠిన వైఖరి అవలంబిస్తుందన్నారు. బాధితులకు అండగా ఉంటూనే, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి గొట్టిపాటి హెచ్చరించారు.

---

# రప్పారప్పా.. వైసీపీ తత్వం

- ప్రజాహితమే టీడీపీ ధ్యేయం
- జగన్ పుట్టినరోజున జంతుబలులు, రక్తాభిషేకాలు
- ఎన్టీఆర్ వర్ధంతి రోజున రక్తదానాలు, హెల్త్‌క్యాంప్‌లు
- ఈ తేడాను ప్రజలు గమనిస్తున్నారు
- సైకో నేతల ఆగడాలను ఉపేక్షించేది లేదు
- రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్



అమరావతి (చైతన్యరథం): సంక్రాంతి పండుగను అందరూ ప్రశాంతంగా జరుపుకుంటుంటే వైసీపీ నేతలు మాత్రం ఆ ప్రశాంత వాతావరణాన్ని భగ్నం చేయడానికి పూనుకుని కుట్రలకు పాల్పడుతున్నారని రాష్ట్ర రెవెన్యూమంత్రి అనగాని సత్యప్రసాద్ మండిపడ్డారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ నేతల సైకోయిజాన్ని ఎంతమాత్రం సహించేది లేదని స్పష్టం చేశారు. ఎన్నికలకు ముందు సైకో పోవాలి.. సైకిల్ రావాలి అనే నినాదం ఫలితంగా ప్రజలు 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి 93శాతం సీట్లతో ఘన విజయం అందించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం చంద్రబాబు సంక్షేమం, అభివృద్ధి రాష్ట్రాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారు. ప్రజాహితం కోరుకునే నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు. నిరంతరం శ్రమిస్తూ వైసీపీ హయాంలో విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నారు. రాష్ట్రాభివృద్ధికి పెట్టుబడులు తీసుకురావడానికి ఎంతగానో కష్టపడుతున్నారు. ఇక్కడ ఎంత తీరికలేకుండా ఉన్నప్పటికీ పెట్టుబడుల కోసం దావోస్ వెళ్తున్నారు. రాష్ట్రాన్ని అగ్రస్థానానికి తీసుకెళ్లాలని తపన పడుతున్నారని మంత్రి అనగాని అన్నారు.

### వైసీపీ శవరాజకీయాలు

ప్రజలందరూ సంక్రాంతి పండుగ సందర్భంగా గాలిపటాలు ఎగరేస్తుంటే సైకో పార్టీ వైసీపీ నాయకులు వెనుకబడిన వర్గాలకు చెందిన నాయకుల తలలు ఎగురేసే కార్యక్రమంలో ఉన్నారు. తుని నియోజకవర్గంలో లాలం బంగారయ్య అనే వ్యక్తిని అతి ఘోరంగా, కిరాతకంగా చంపారు, సైకో పాలన పోయింది. రాష్ట్రం సుభిక్షంగా ఉన్న సమయంలో ప్రజల్ని భయభ్రాంతానికి గురిచేస్తున్నారు. పల్నాడులో రెండు వర్గాల మధ్య ఉన్న గొడవకు పార్టీ రంగులు పులిమి శవ రాజకీయం చేశారు. వైసీపీ హయాంలో అనేకమంది బడుగు, బలహీన వర్గాల వారిని హతమార్చారు. తోట చంద్రయ్య, అమర్ నాథ్ గౌడ్ లాంటి వారిని పొట్టన పెట్టుకున్నారు. దాదాపు 700 మందికి పైగా దళితుల్ని హత్య చేశారని మంత్రి అనగాని గుర్తుచేశారు.

### బీసీల అభ్యున్నతి గిట్టని జగన్

హెల్తీ, వెల్తీ, హ్యాపీ స్టేట్‌గా ఏపీ ఉండాలనే లక్ష్యంతో సీఎం చంద్రబాబు ముందుకు సాగుతున్నారు. జగ్గన్నతోట ప్రభలు, గండికోట ఉత్సవాలు, ఫ్లెమింగో ఉత్సవాలు సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా జరుపుకుంటుంటే మాజీ ముఖ్యమంత్రి జగన్ జన్మదినం రోజున నేరాలను ప్రోత్సహించేలా ఆ పార్టీ నాయకులు వ్యవహరించారు.

వైసీపీ రక్తంలోనే సైకో తత్వం ఉంది. బలులు, రక్తాన్ని చిందించటమే వారి పని. అందుకు భిన్నంగా టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి రోజున సేవా కార్యక్రమాలు, రక్తదానాలు చేశాం. పేదలకు బ్రెడ్, పాలు పంపిణీ చేశాం. హెల్త్ క్యాంప్‌లు నిర్వహించాం. వైసీపీ నాయకులు ప్రజల్ని భయభ్రాంతానికి గురి చేసి బడుగు, బలహీన వర్గాలను అణచివేశారు. అందుకు భిన్నంగా టీడీపీలో తొలినుంచీ బీసీలకు పెద్దపీట వేస్తున్నాం. ఎన్టీ రామారావు బీసీలకు గుర్తింపునిచ్చి.. రాజ్యాధికారం ఇచ్చి.. వారికి ఉన్నత స్థానాలకు తెచ్చారు. తరువాత చంద్రబాబు కూడా వాటిని కొనసాగిస్తున్నారు. బీసీలు పైకి రావటం ఓర్వలేని జగన్.. వారిని మానసికంగా కుంగదీయాలని చూస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు తగ్గించటంతో 16,800 బీసీలు పదవులకు దూరమయ్యారు. సబ్ ప్లాన్ నిధులు తొలగించారు. రుణాలు నిలిపివేశారు. వెనుకబడిన వర్గాలు పైకి రాకూడదనేదే జగన్ మనస్తత్వం. సాక్షి పత్రికలో వచ్చేవన్నీ తప్పుడు కథనాలే. హత్యలు, దాడులను ప్రేరేపిస్తూ, వైసీపీ నేతలు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. మహిళలను కించపరిచే విధంగా వ్యవహరిస్తున్నారు. అలాంటివాటిని ఈ ప్రభుత్వం చూస్తూ ఊరుకోబోదు. లాలం బంగారయ్య కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుంది. బంగారయ్యది సైకో నాయకులు ప్రేరేపించిన హత్య. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ ప్రభుత్వం బడుగు, బలహీనవర్గాలతో పాటు రాష్ట్ర ప్రజలందరికీ అండగా ఉంటుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ స్పష్టం చేశారు.

చైతన్యరథం

# ఆ హత్యలకు కారణం జగనే

- మంత్రి సవిత మండిపాటు
- తుని, పల్నాడు ఘటనల వెనుక వైసీపీ గూండాలు
- రప్పా..రప్పా... అని జగన్ అంటుంటే రెచ్చిపోతున్న వైసీపీ మూకలు
- పండగపూట రాష్ట్రంలో దాడులు, అలజడులు
- దాడులకు, దౌర్జన్యాలను ఉక్కుపాదంతో అణిచివేస్తాం



పెనుకొండ (చైతన్యరథం): జగన్ ప్రోద్భలంతోనే వైసీపీ గూండాలు రెచ్చిపోతున్నారని, పండగపూట తుని, పల్నాడులో జరిగిన హత్యలకు ఆయన వ్యాఖ్యలే కారణమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత ఆగ్రహం వ్యక్తంచేశారు. సంక్రాంతి పండుగను ప్రజలంతా ఆనందోత్సవాలతో జరుపుకుంటుంటే, వైసీపీ గూండాలు మాత్రం రప్పా...రప్పా...అంటూ రాష్ట్రంలో దాడులకు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారన్నారు. పల్నాడులో ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన ఘర్షణను కూలాలకు ఆపాదిస్తున్నారని మండిపడ్డారు. తుని నియోజక వర్గం కోటనందూరు మండలం అల్లిపూడి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు, బీసీ నేత లాలం బంగారయ్యను అతి కిరాతికంగా హత్య చేశారన్నారు. దాడులకు, హత్యలకు పాల్పడేవారిని ఉక్కుపాదంతో అణిచి వేస్తామని మంత్రి హెచ్చరించారు. ఆదివారం శ్రీసత్య సాయి జిల్లా పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడుతూ అధికారం కోల్పోవడంతో జగన్‌కు మతిభ్రమించిందన్నారు. కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధిని, సంక్షేమాన్ని చూసి, ప్రజలు ఆనందోత్సాహాలతో సంక్రాంతి జరుపుకోవడాన్ని జగన్ ఓర్వలేకపోతున్నాడన్నారు. హత్య రాజకీయాలకు, శవ రాజకీయాలకు తెర లేపి, వైసీపీ గూండాలతో రాష్ట్రంలో అలజడులు సృష్టించడానికి కుట్ర పన్నాడని జగన్ పై మంత్రి సవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. జగన్ ఎన్ని కుట్రలు పన్నినా, రప్పా... రప్పా...అని బెదిరించినా రాష్ట్రంలో అభివృద్ధిని, సంక్షేమాన్ని మరింత పరుగులు పెట్టిస్తామని మంత్రి సవిత స్పష్టంచేశారు.

### కులాల మధ్య కొట్లాటకు జగన్ కుట్ర

పల్నాడు జిల్లా మాచవరం మండలం పిన్నెలి గ్రామంలో ఇద్దరు దళిత యువకులు కత్తులతో ఘర్షణ జరిగి ఒక వ్యక్తి మృతి చెందాడని మంత్రి సవిత తెలిపారు. ఈ ఘటన బాధాకరమన్నారు. ఈ ఘటనపై జగన్ శవ రాజకీయాలకు పాల్పడుతున్నారన్నారు. ఇద్దరు వ్యక్తుల మధ్య వ్యక్తిగత జరిగిన ఘర్షణను కులాలకు ఆపాదిస్తూ విద్వేషాలు రెచ్చగొట్టేందుకు జగన్ కుట్ర పన్నుతున్నాడని మండిపడ్డారు. ఆయనకు మొదటి నుంచి శవ రాజకీయాలు చేయడం అలవాటుగా మారిందన్నారు. తండ్రి శవంతోనే సీఎం కుర్చీ కోసం పాకులాడిన ఘనుడని విమర్శించారు. వైసీపీ హయాంలో రాష్ట్రంలోనూ, పల్నాడు జిల్లాలోనూ రక్తం ఏరులై పారిందన్నారు. ఎందరో ఎస్సీలను, బీసీలను, టీడీపీ నాయకులను హత్య చేశారన్నారు. బీసీలైన అమర్నాథ్ గౌడ్, తోట చంద్రయ్యలను హత్య చేయడంతో పాటు మాస్క్ అడిగిన పాపానికి దళిత వైద్యుడు సుధాకర్ పై పిచ్చోడనే ముద్ర వేసి ఏవిధంగా ప్రాణం తీసుకునే ఏ విధంగా వేధించి ఆత్మహత్య చేసుకునేలా చేశారో ప్రజలందరికీ తెలుసన్నారు. దళిత డ్రైవర్‌ను చంపి డోర్ డెలివరీ చేసిన ఘటనలను ఎవరూ మరిచిపోలేదన్నారు.

### జగన్ ప్రోద్భలంతోనే దాడులు

రప్పా...రప్పా... నరుకుతామంటూ జగన్ సహా వైసీపీ పెద్దలు బహిరంగంగానే అంటుండడంతో ఆ పార్టీ గూండాలు రెచ్చిపోతున్నారు. రాష్ట్రమంతటా సంక్రాంతి సంబరాలు జరుగుతుంటే, జగన్ ప్రోద్భలంతో వైసీపీ గూండాలు కత్తులతో టీడీపీ నాయకులు, కార్యకర్తలపై దాడులకు దిగుతున్నారు. గత రెండు మూడ్రోజుల నుంచి రాష్ట్రంలో జరిగిన ఘటనలే ఇందుకు నిదర్శనమన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అలజడులు, దాడులు, హత్యలకు రప్పా...రప్పా... అంటే తప్పేంటి అంటూ జగన్ చేసిన వ్యాఖ్యలే పరోక్షంగా కారణమయ్యాయన్నారు. దాడులకు, హత్యలకు పాల్పడేవారిని ఉక్కుపాదంతో అణిచివేస్తామని మంత్రి హెచ్చరించారు.

---

## తెలుగువారి ఖ్యాతిని చాటిన మహానేత ఎన్టీఆర్



- రాయలసీమ అభివృద్ధికి విశేష కృషి
- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి (చైతన్యరథం): తెలుగువారి ఖ్యాతిని ప్రపంచమంతా చాటి చెప్పిన గొప్ప మహనీయ వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని రాష్ట్ర రవాణా , యువజన, క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా ఆదివారం అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం, డి.అబ్బవరం గ్రామంలోని ఎన్టీఆర్ విగ్రహానికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి మాట్లాడుతూ.....తెలుగు ఖ్యాతిని వ్యాప్తి చేయడానికి నందమూరి తారక రామారావు ఎంతో కృషి చేశారన్నారు. ఎన్టీఆర్ గొప్ప నటుడిగా ఎన్నో చిత్రాల్లో నటించారని, ఇప్పటికీ కూడా ఆయన అందరి మనస్సుల్లో చిరస్థాయిగా ఉండిపోయాన్నారు. ముఖ్యంగా ఎన్టీఆర్ నుండి సమయపాలన, మంచితనం, ఇచ్చిన మాటను తప్పకపోవడం లాంటి సుగుణాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అదే విధంగా ప్రజల శ్రేయస్సు కోసం పార్టీని స్థాపించి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉమ్మడి తెలుగు రాష్ట్రానికి విశిష్ట సేవలు అందించారని కొనియాడారు. కోస్తా జిల్లాలకు దీటుగా రాయలసీమ జిల్లాలు ముందుండాలన్న ఆలోచనతో మన ప్రాంతంలో ప్రాజెక్టులను నిర్మించి రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. పేదల పెన్నిధి ఎన్టీఆర్ అన్నారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఆకాశమంత ఎత్తులో నిలబెట్టేందుకు పోరాటం చేసిన మహా నాయకుడు అన్నారు. అప్పట్లో రూ.2 కే కిలో బియ్యం, విప్లవాత్మక సంక్షేమ పథకాలతో..చరిత్ర గతిని మార్చిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియా డారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

---

## సంక్షేమానికి ఆద్యుడు అన్న ఎన్టీఆర్

- మంత్రి నిమ్మల రామానాయుడు
- పాలకొల్లులో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



పాలకొల్లు (చైతన్యరథం): రాష్ట్రం లోనే కాదు దేశంలోనే సంక్షేమాన్ని పరిచయం చేసినది అన్న ఎన్టీఆర్ అని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు పశ్చిమ గోదా వరి జిల్లా పాలకొల్లులో ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక గాంధీ బొమ్మల సెంటర్లో ఎన్టీఆర్ కాంస్య విగ్ర హానికి నాయకులతో కలిసి మంత్రి రామానాయుడు పూలమాలవేసిఘనంగా నివాళులర్పించారు. పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు అందజేశారు. ధర్మారావు ఫౌండే షన్ ఆధ్వర్యంలో 108వ రక్తదాన శిబిరం నిర్వహించి రక్తదానం చేసిన పార్టీ శ్రేణులను, యువకులను అభినందించి పండ్లు, జ్యూస్ అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ చరిత్రలో క్రీస్తు శకం, క్రీస్తు పూర్వం అన్నట్లుగా తెలుగుజాతి చరిత్రలో ఎన్టీఆర్‌కు ముందు, ఎన్టీఆర్ తర్వాత అన్నారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ఎన్టీఆర్ చాటి చెబితే ఆత్మవిశ్వాసాన్ని చంద్రబాబు చాటి చెబుతున్నారన్నారు. వెనుకబడిన వర్గాలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పిం చిన ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా పరిపాలన వ్యవహారాల్లో అనేక నూతన సంస్కరణల కు ఆద్యుడుగా పేర్కొన్నారు. నేడు ఎన్టీఆర్ ఆశయాలకు కనుగుణంగా చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు అందిస్తున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, బోనం నరసింహారావు, తులా రామలింగేశ్వర రావు, మందాది అవినాష్,అల్లం తాతజీ, ధనాని సూర్యప్రకాష్, వల్లభ శ్రీనివాస్, పొట్నూరి శ్రీనివాస్, మల్లుల వెంకట్, మండల రాంప్రసాద్,కిలారి రామారావు, బిరుదుకోట శేఖర్, జగ్గోతు రాంబాబు, మల్లంపల్లి పకీర్ బాబు, మకల బుచ్చిరాజు, తదితరులు పాల్గొన్నారు.

---

### తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్

**- మంత్రి ఎన్ఎండి ఫరూక్**

సంద్యాల (చైతన్యరథం): తెలుగువారి ఆత్మగౌరవానికి నిలువెత్తు రూపం స్వర్గీయ ఎన్టీఆర్ అని రాష్ట్ర న్యాయ,మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. నంద్యాలలో తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామా




రావు 30వర్ధంతి వేడుకలు ఆదివారంఘనంగా నిర్వహించారు. మంత్రి ఫరూక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం, అన్నదాన కార్య క్రమాలు జరిగాయి. మంత్రి ఎన్ఎండి ఫరూక్ పార్టీ శ్రేణులతో కలిసి తెలుగుదేశంపార్టీ కార్యాలయం నుండి పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహంవరకు పాదయాత్ర నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈసందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ తెలుగువారికి ఒక గుర్తింపును, ఆత్మగౌరవాన్ని అందించిన మహనీయుడు ఎన్టీఆర్ అని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త కృషిచేయాలని పిలుపునిచ్చారు. తన లాంటి సామాన్య మైనారిటీకి రాజకీయాల్లో గుర్తింపునిచ్చి, మంత్రిని చేసి,ఈస్థాయిలో నిలబెట్టిన మహనీయుడు ఎన్టీఆర్ అని,ఆయన పెట్టిన రాజకీయ భిక్ష వల్లే నేడు తాను ఈ హోదాలో ఉన్నాన న్నారు. ఈకార్యక్రమంలో స్థానిక తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చైతన్యరథం

# ప్రజల గుండెల్లో అమరుడు ఎన్టీఆర్

**- మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**

**- ఒంగోలులో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి**




ఒంగోలు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత నేత ఎన్టీఆర్ ప్రజల గుండెల్లో ఎప్పటికీ నిలిచిఉంటారని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి, ప్రకాశం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. ప్రకాశం జిల్లా కేంద్రం ఒంగోలులో ఆదివారం ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో జిల్లామంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి, ఒంగోలు పార్లమెంటు సభ్యుడు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, స్థానిక శాసనసభ్యులు దామరచర్ల జనార్దన్, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ తెలుగువారి ఆరాధ్య నాయకుడు, మహా పురుషుడు, మహా నటుడు, నాయకుడు, ప్రజా సేవకుడు, ప్రజల కోసం తపించి, ప్రజల కోసమే తన జీవితాన్ని త్యాగం చేసిన పుణ్య పురుషుడు నందమూరి తారక రామారావు అని కొనియాడారు. ఆ మహానుభావుడి విగ్రహావిష్కరణలో పాల్గొనడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే సూక్తితో రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన గొప్ప నాయకుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు కి నివాళులర్పించడం మహత్తర భాగ్యంగా భావిస్తున్నానన్నారు. అలాగే ఎన్టీఆర్ విగ్రహాలు ఏర్పాటు విషయం పై మాట్లాడుతూ ప్రభుత్వఖర్చుతో విగ్రహాలు ఏర్పాటు చేయరాదని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారన్నారు. ప్రపంచంలో ఉన్న తెలుగు వారు తలా ఒక రూపాయి ఇచ్చినా వేల కోట్ల రూపాయలు సమకూరి విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు అవకాశం ఉంది. వీటిపై కొన్ని శక్తులు బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి ఆనం విమర్శించారు.

### తెలుగుఖ్యాతిని చాటిన ఎన్టీఆర్: మంత్రి డోలా

కార్యక్రమంలో మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ తెలుగు జాతి శక్తిని దశ దిశలా చాటి చెప్పిన మహనీయులు ఎన్టీఆర్ అన్నారు. విప్లవాత్మకమైన సంక్షేమ పథకాలతో పేదల గతిని మార్చిన మహనీయుడు ఎన్టీఆర్. పేదలకు రెండు రూపాయలకే కిలో బియ్యం, పక్కా ఇళ్లు, జనతా వస్త్రాలు, ఆస్తిలో మహిళలకు సమాన వాటా ఎన్టీఆర్ ఘనతే, సూర్య చంద్రులు ఉన్నంతకాలం ఎన్టీఆర్ నామస్మరణ మారు మోగుతూనే ఉంటుంది. ఒంగోలు మహానాడు రాష్ట్ర చరిత్రను మలుపు తిప్పింది. ఎన్టీఆర్ ఆశయాలకనుగుణంగా పాలన సాగిస్తూ.. రాష్ట్రం కోసం సీఎం చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రజలకు వివరించాలి. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం సుస్థిర కాలం కొనసాగాలన్నారు.

---

# ఢిల్లీని వణికించిన నాయకుడు ఎన్టీఆర్



- **తెలుగు జాతి కీర్తిని ప్రపంచానికి చాటిన గొప్ప నాయకుడు**
- **వర్ధంతి సందర్భంగా మంత్రి పార్థసారథి నివాళి**

నూజివీడు(చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా ఏలూరు జిల్లా నూజివీడు పట్టణం పోతిరెడ్డిపాడు సెంటర్లోని ఎన్‌టీఆర్ విగ్రహానికి రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఘనంగా నివాళులు అర్పించారు. మొదటిగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం నినాదంతో టీడీపీని స్థాపించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అధికారం చేపట్టి నాటి ఢిల్లీ గద్దె ను సైతం వణికించిన నాయకుడు నందమూరి తారక రామారావు అన్నారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి వినూత్న సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలుతో జాతీయ రాజకీయాలను సైతం ప్రభావితం చేసిన నాయకుడు ఎన్టీఆర్ అన్నారు. ఆయన ప్రవేశపెట్టిన రెండు రూపాయల కిలో బియ్యం నేటికీ ఆయన్ని పాలనను గుర్తుచేస్తుందన్నారు. పేదలకు కూడు, గుడ్డ నీడను పేదలకు అందించిన నాయకుడు ఎన్టీఆర్ అన్నారు, స్త్రీలకు ఆస్తి హక్కు కల్పించిన మహానుభావుడు, బడుగు బలహీన వర్గాలకు చట్ట సభల్లో ప్రవేశం కల్పించి రాజకీయ చైతన్యం తెచ్చిన నాయకుడు ఎన్టీఆర్. బడుగు బలహీన వర్గాలకు రాజకీయ భిక్ష పెట్టిన గొప్ప నాయకుడు అన్నారు. రాజకీయంగా, సామాజికంగా అనేక సంస్కరణలు తీసుకొచ్చి పేద ప్రజల స్థితిని, గతిని మార్చిన నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు.

ఆయన తరువాత రాష్ట్ర పాలక పగ్గాలను చేపట్టిన చంద్రబాబు తన మార్క్ రాజకీయాన్ని చూపుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పయనించేలా చేశారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసిన తీరును అందరూ చూశారన్నారు. అదే రీతిన నవ్యాంధ్ర రాజధాని నిర్మాణాన్ని పరుగులు పెట్టిస్తున్నారన్నారు. ఒకవైపు అభివృద్ధి, మరోవైపు ప్రజా సంక్షేమ పథకాలతో రాష్ట్రాన్ని జాతీయ స్థాయిలో మొదటి స్థానంలో నిలుపుతున్నారన్నారు. తాత ఎన్టీఆర్, తండ్రి చంద్రబాబు రాజకీయ వారసత్వ బాటలో నడుస్తున్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలో ఐటీ, ఏఐ, డేటా సెంటర్ ల అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. ఏ రాజకీయ పార్టీలో అయినా అగ్రస్థానంలో ఉన్న నాయకుల తరువాత ఎవరు వస్తారు అనే ప్రశ్న ఉత్పన్నం అవుతుందని, టిడిపిలో మాత్రం ఆ ప్రశ్నకి ఆస్కారం లేదన్నారు. టిడిపి యువ నాయకుడు నారా లోకేష్ యువగళంతో తన విజన్ ఏమిటో ముందే చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సీహెచ్ దుర్గా ప్రసాద్, మున్సిపల్ వైస్ చైర్మన్, పీ సత్యనారాయణ, ఎమ్, జగదీష్, వై, కిషోర్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు,

# సంక్షేమ పథకాలకు ఆద్యుడు ఎన్టీఆర్

- **తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీక**
- **రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్**



రామచంద్రపురం(చైతన్యరథం): తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానటుడు, సంక్షేమ పథకాల కు ఆద్యుడు, మాజీ ముఖ్యమంత్రి, విశ్వ విఖ్యాత నటుడు నందమూరి తారక రామారావు(ఎన్‌టీఆర్) సేవలు చిరస్మర ణీయమని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు.ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా డా.బీఆర్ అంబే ద్కర్ కోనసీమజిల్లా రామచంద్రపురంలో పసలపూడి బైపాస్‌సెంటర్లోఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి, కొత్తూరులో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి, తెలుగుదేశంపార్టీ కార్యాల యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం,జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్ర శేఖర్, ఓటమిపార్టీ నాయకులు సమక్షం లో మంత్రి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ఎన్‌టీఆర్ పార్టీపెట్టిన తొమ్మిది నెలల్లోనే అధికారం చేపట్టి రికార్డు సాధించారన్నారు. ఢిల్లీ రాజకీయాలను శాసించే స్థాయికి ఎది గారని ప్రశంసించారు.పేద ప్రజల పాలి ట దేవునిగా,రాజకీయవేత్తలకు దార్శనిక నాయకుడుగా, రాజకీయాల్లో ప్రజాపాల నకు నాంది పలికిన యుగ పురుషుడని కొనియాడారు.పేదల సంక్షేమమే లక్ష్యం గా అనేక విప్లవాత్మక పథకాలను అమ లుచేసి కోట్లాదిమంది హృదయాల్లో చిర స్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని జాతీయ స్థాయికి తీసుకెళ్లిన నాయకుడు ఎన్టీ ఆర్ అని మంత్రి తెలిపారు. కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ఆయన ప్రవేశపెట్టి న సామాజిక న్యాయం, ప్రజా స్వామ్య విలువలు నేటి తరానికి మార్గదర్శకమని అన్నారు. ఎన్‌టీఆర్ ఆశయాలు, సిద్ధాం తాలను కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొంటూ,ప్రజ లకోసం నిరంతరం పనిచేయాలని పిలు పునిచ్చారు. జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలుగు జాతి ఉన్నంతవరకు ఎన్టీఆర్ పేరుశాశ్వతంగా తెలిసిపోతుంది నిలిచిపోతుందన్నారు.

---

# సంక్షేమ ప్రదాత ఎన్టీఆర్

**- మంత్రి గుమ్మిడి సంధ్యారాణి**

సాలూరు(చైతన్యరథం): ఎన్టీఆర్ 30వ వర్ధంతి సంద ర్భంగా గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యా రాణి ఘననివాళులు అర్పించారు. పార్వతీపురం మన్యంజిల్లా సాలూరుమండలం శివరాంపురంగ్రామం, సాలూరుపట్టణంలోని డీలక్స్ సెంటర్‌లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళిఅర్పించారు.ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు,పేదలకు బట్టలు పంపిణీ చేశారు.ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ సంక్షేమ ప్రదాత, బడుగు బలహీన వర్గాల ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు అని కొనియాడారు. రూ.2కిలో బియ్యంతో పేదల ఆకలి తీర్చిన మానవతా మూర్తి ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికీ పక్కా ఇంటికలను సాకారం చేసిన మహానేత ఎన్టీఆర్ అని తెలిపారు. మహిళలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించివారి అభ్యున్నతికి బాటలు వేసిన దూరదృష్టి నాయకుడు ఎన్టీఆర్ అని గుర్తుచేశారు. ఆమహనీయుని 30వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పిస్తున్నామని మంత్రి తెలిపారు ఎన్టీఆర్ అడుగు జాడల్లో నడుస్తూ రాష్ట్ర అభి వృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు.



చైతన్యరథం

# కారణజన్ముడు, యుగపురుషుడు ఎన్టీఆర్

- ఆయన పథకాలు నేటికీ ఆదర్శదాయకం
- ఎన్టీఆర్ ఆశయాలనకు ముందుకు తీసుకెళతాం
- కోటి మంది సభ్యత్వంతో టీడీపీ కొత్త రికార్డు
- ఎన్టీఆర్ వర్ధంతి సభలో మంత్రి గొట్టిపాటి



అద్దంకి/బాపట్ల/చిలకలూరిపేట (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ ఎన్టీ రామారావు కారణజన్ముడని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కొనియాడారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో ఆదివారం పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల్లో విగ్రహావిష్కరణలు చేశారు. ముందుగా చిలకలూరి పేటలో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎడ్ల బండ్ల పందేలను ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలుతో కలిసి మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు. ఆ తరువాత కొరిశపాడు మండలం, బొడ్డువాని పాలెం గ్రామం, కారంచేడు మండలం పోతినవారి పాలెం గ్రామం, బాపట్ల మండలం భర్తిపూడి గ్రామాల్లో మూడు చోట్ల ఏర్పాటు చేసిన ఎన్టీ రామారావు విగ్రహాలను మంత్రి గొట్టిపాటి ఆవిష్కరించారు. కొరిశపాడు మండలం బొడ్డువాని పాలెంలో రూ.30 లక్షలతో నిర్మించిన కాపు కమ్యూనిటీ భవన్‌ను ప్రారంభించారు. అదే గ్రామంలో కోటి రూపాయిలతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలను ప్రారంభించారు. అనంతరం రాత్రి యుద్ధనపూడి మండలంలోని అనంతవరం గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో ఎన్టీఆర్ కళా పరిషత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నాటక పోటీలను మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు.

**దార్శనికతకు నిలువెత్తు రూపం**

ఈ సందర్భంగా తెలుగోడి కీర్తిని ప్రపంచానికి చాటిన ఎన్టీఆర్ గొప్పతనాన్నిమంత్రి గొట్టిపాటి రవి వివరించారు. ఎప్పుడో 40 సంవత్సరాల క్రితం పేదల సంక్షేమాన్ని, వారి అభివృద్ధిని కాంక్షిస్తూ ఎన్టీఆర్ ప్రవేశ పెట్టిన పథకాలు నేటికీ అమలవుతుండటమే ఎన్టీఆర్ దార్శనికతకు నిదర్శనమని స్పష్టం చేశారు.

ఆంధ్రప్రదేశ్ తో పాటు అనేక రాష్ట్రాల్లో అమలవుతున్న రెండు రూపాయలు కిలో బియ్యం, పేదలకు ప్రభుత్వ ఇళ్లు, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు వంటి ఎన్టీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ఇప్పటికీ ఆదర్శప్రాయంగా నిలుస్తున్నాయని ఆయన కొనియాడారు. అక్రమ సంపాదనతో ఇప్పుడు పార్టీలు పెడుతున్నారని, నాలుగు దశాబ్దాలకు పూర్వమే, తెలుగోడి ఆత్మ గౌరవం కోసం పార్టీ పెట్టిన ఘన చరిత్ర, యుగపురుషుడు ఎన్టీఆర్ దే అన్నారు. సినీ రంగమైనా, రాజయరంగమైనా ఎన్టీఆర్ కు పోటీ ఎన్టీఆరేనని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు.

**కూలదోయాలని చూసినా..**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తుందని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. గతంలో బాపట్ల జిల్లా బర్తిపూడిలో ఎన్టీఆర్ విగ్రహాలను ధ్వంసం చేయడం పిరికి పంద చర్యగా అభివర్ణించారు. లక్ష్మీ పార్వతి, జగన్మోహన్ రెడ్డి రూపంలో టీడీపీని కూలదోయాలని చూసినా చంద్రబాబు నాయుడును అక్రమ కేసుల్లో జైలుకు పంపినా పార్టీని నిలబెట్టారన్నారు. చంద్రబాబు ఆధ్వర్యంలో కోటి సభ్యత్వం కలిగిన పార్టీగా టీడీపీ చరిత్ర సృష్టించిందని హర్షం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఎడ్ల బండ్ల పందేలు, నాటక పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇటువంటి కార్యక్రమాల నిర్వహణతో మన సంస్కృతీ సంప్రదాయాలు ముందు తరాలకు తెలుస్తాయన్నారు. కార్యక్రమాల్లో టీడీపీ కార్యకర్తలతో పాటు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

---

## పేదల ఆరోగ్యానికి అండగా ప్రభుత్వం

- 39 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి సుభాష్




రామచంద్రపురం (చైతన్యరథం): పేదల కష్టకాలంలో భరోసాగా ముఖ్యమంత్రి సహాయ నిధి ఆదుకుంటుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని మంత్రి స్పష్టం చేశారు. ఆదివారం డా బీఆర్ అంబేద్కర్ కోన సీమజిల్లా రామచంద్రపురం క్యాంపు కార్యాలయంలో 39మంది లబ్ధిదారు లకు రూ. 24లక్షల61వేల387రూపా యల ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కులను మంత్రి సుభాష్ అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ, ప్రజల కష్టాలను అర్థం చేసుకుని తక్షణ సాయం అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. తీవ్రమైన అనారోగ్యాలు, ప్రమాదాలు, అత్యవసర వైద్య ఖర్చుల సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి పేద జీవితాలకు ఆర్థిక ఊరటగా నిలుస్తోందని పేర్కొన్నారు. పేదవాడి కన్నీరు తుడిచే బాధ్యత ప్రజా ప్రభుత్వానిదే అని మంత్రి పేర్కొంటూ, ఎలాంటి ఆర్థిక పరిస్థితుల్లో ఉన్నా అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం సహాయ నిధి ద్వారా న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ప్రజలు దళారుల మాటలు నమ్మకుండా నేరుగా ప్రజాప్రతినిధులు, అధికారులను సంప్రదించాలని సూచించారు. సీఎంఆర్ఎఫ్ నిధుల పంపిణీ పూర్తిగా పారదర్శకంగా జరుగుతోందని, ప్రభుత్వ సంక్షేమ విధానాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమమే ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యమని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పెంకే అన్నపూర్ణ, పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవల్లి శివ, కాజులూరు మండల అధ్యక్షులు చవ్వాకుల నారాయణమూర్తి (డాక్టర్ బాబు), స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ సలాది రమేష్, కె గంగవరం మండల అధ్యక్షులు మేడిశెట్టి రవికుమార్, రామచంద్రపురం రూరల్ మండలం అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, రాష్ట్ర బీసీ సెల్ నాయకులు పెంకే సాంబశివరావు, సిర్రా సురేష్, వనుం వీరబ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ అంటే మూడక్షరాలు కాదు..

# తెలుగుజాతి ఆత్మ గౌరవ ప్రతీక

- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



ప్రకాశం/తూర్పు నాయుడుపాలెం (చైతన్యరథం):ఎన్టీఆర్ అనేది మూడక్షరాల పేరు కాదు అది తెలుగుజాతి ఆత్మ గౌరవ ప్రతీక అని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు.ఆదివారం నాడు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ప్రకాశంజిల్లా తూర్పునాయుడుపాలెంలో మ్యారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యతో కలసి ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు పూల మాలలు వేసి మంత్రి స్వామి నివాళులర్పించారు. అనంతరం ఒంగోలులో జరిగిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో మంత్రి డిఎస్ బీవీ స్వామి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ... ఎన్టీఆర్ అనేది మూడక్ష రాల పేరు కాదు అది తెలుగుజాతి ఆత్మ గౌరవ ప్రతీక అన్నారు. తెలుగు జాతి శక్తిని దశ దిశలా చాటి చెప్పిన మహనీ యులు ఎన్టీఆర్. విప్లవాత్మకమైన సంక్షేమ, అభివృద్ధి పథకాలు తీసుకొచ్చి పేదల గతిని మార్చిన గొప్పనాయకుడు ఎన్టీఆర్. పేదలకు రెండు రూపాయలకే కిలో బియ్యం, పక్కా ఇళ్లు, జనతా వస్త్రాలు, ఆస్తిలో మహిళలకు సమాన వాటా వంటి విప్లవాత్మక నిర్ణయాలతో ఎన్టీఆర్ పాలన లో తనదైన ముద్ర వేశారు. ఎన్టీఆర్ సినీ రంగంలో ఉన్నా, రాజకీయరంగంలో ఉన్న ప్రజా సంక్షేమంకోసం పాటుపడ్డారు. తెలుగుజాతి ఉన్నంత కాలం ఎన్టీఆర్ కీర్తి అజరామరంగా వెలుగుతూనే ఉంటుంది. ఒంగోలు మహానాడు రాష్ట్ర చరిత్రను మలుపు తిప్పింది. ఎన్టీఆర్ ఆశయాలకను గుణంగా పాలన సాగిస్తూ.. రాష్ట్రం కోసం సీఎం చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమి స్తున్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని కూటమి నాయకులు, కార్య కర్తలు ప్రజలకు వివరించాలి. రాష్ట్ర అభివృద్ధి,ప్రజా సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం సుస్థిర కాలం ఉండాలని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు.

## విశాఖలో ఎన్టీఆర్ వర్ధంతి.. నేతల ఘన నివాళులు

విశాఖపట్నం(చైతన్యరథం): విశాఖ పట్నంలో తెలుగుదేశంపార్టీ వ్యవస్థాప కులు, స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి కార్యక్రమంలో శాసన మండలి ప్రభుత్వ విప్ డా.వేపాడ చిరంజీవిరావు పాల్గొని ఘన నివాళులు అర్పించారు. ఆర్కే బీచ్, తెలుగుదేశంపార్టీ కార్యాలయాల వద్ద ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించా రు. ఈకార్యక్రమంలో విశాఖ ఎంపీ ఎం. శ్రీ భరత్, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణ బాబు, గంటా శ్రీనివాసరావు, విశాఖ పార్లమెంటు టీడీపీ అధ్యక్షులు చోడే వెంకట పట్టాభిరామ్,మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, తదితర నేతలు, పెద్ద ఎత్తున అనుబంధ సంఘాల ప్రతి నిధులు, కార్యకర్తలు పాల్గొని నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ డా. వేపాడ మాట్లాడుతూ.. తెలుగు వారి ఆత్మగౌరవ పరిరక్షణ కోసం, అభివృద్ధి కోసం ఎన్టీ రామారావు అందించిన అసమాన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆయన ఆశయ సాధన కోసం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలందరూ పునరంకితం కావాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.

# ఆరోగ్యశాఖలోనూ 'అవేర్' సేవలు

- హిస్టారికల్ డేటా ఆధారంగా వ్యాధుల తీవ్రత ప్రాంతాల గుర్తింపు
- ఆర్టీజీఎస్ తో అనుసంధానం
- సత్వర, ముందస్తు చర్యలు తీసుకునేందుకు అవకాశం
- సీఎం చంద్రబాబు ఆదేశాలతో ప్రత్యేక చర్యలు
- వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ వెల్లడి

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో సీజనల్ వ్యాధులను రియల్ టైమ్‌లో పర్యవేక్షించి, వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవడానికి రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్)లోని అవేర్ విభాగం సేవలను వినియోగించుకోనున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల ప్రకారం రాష్ట్రంలో వ్యాధులు ప్రబలకుండా సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించుకునే దిశగా వైద్య, ఆరోగ్యశాఖ అడుగులు వేస్తోందని చెప్పారు. ఇందుకోసం ఆర్టీజీఎస్‌లోని అవేర్ (అడ్వాన్స్ వార్నింగ్ అడ్వైజరీ ఫర్ రిసిలియెంట్ ఎకోసిస్టమ్) ద్వారా రాష్ట్రంలో వ్యాధుల తీవ్రత, వ్యాప్తికి ఉన్న అవకాశాలను ప్రాథమిక దశలోనే గుర్తించి వాటిని సత్వరం నివారించే దిశగా త్వరలో చర్యలు తీసుకుంటామన్నారు.

### ఐదారు సంవత్సరాల డేటా ఆధారంగా

గత ఐదారు సంవత్సరాల్లో (హిస్టారికల్ డేటా) గ్రామాలు, సచివాలయాల వారీగా అంటువ్యాధులు (డెంగీ, మలేరియా, టైఫాయిడ్, ఇతర) కేసెస్ డేటా ఆధారంగా విశ్లేషిస్తారు. అలాగే వాతావరణ మార్పులకు అనుగుణంగా వ్యాప్తి చెందే సీజనల్ డిసీజెస్‌కు సంబంధించి ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలకు ఆర్టీజీఎస్‌లోని సాంకేతిక సదుపాయాలను వినియోగించుకోనున్నారు. ఆర్టీజీఎస్ సేవలను ఎలా ఉపయోగించుకోవాలనే దానిపై డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్, డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అధికారులకు అవగాహన కలిపించారు.

### ముందస్తు అంచనా

ఆర్టీజీఎస్ లోని అవేర్ విభాగం ఎప్పటికప్పుడు



వాతావరణ మార్పులను పసిగట్టి ప్రభుత్వ యంత్రాంగాన్ని, ప్రజలను అప్రమత్తం చేస్తుంటుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ చెప్పారు. ఇప్పుడు మారుతున్న వాతావరణాన్ని బట్టి ఆయా ప్రాంతాల్లో ఎలాంటి వ్యాధులు ప్రబలగలవో డేటా విశ్లేషణతో అవేర్ విభాగం ద్వారా ముందఅస్తుగానే పసిగట్టి సమర్థవంతమైన చర్యలు తీసుకోవడానికి వీలవుతుందన్నారు. డెంగీ, మలేరియా, టైఫాయిడ్, ఇతర కేసులను సచివాలయాల వారీగా గుర్తిస్తామని చెప్పారు. ఇందుకు ఆయా ప్రాంతాల భౌగోళిక పరిస్థితులు (జియో ఇన్ఫర్మేషన్ సిస్టమ్) కూడా పరిగణలోనికి తీసుకుంటామని తెలిపారు. గత ఐదారు సంవత్సరాల్లో నమోదైన కేసుల వివరాలను కూడా అనుసంధానం చేస్తామని తెలిపారు తద్వారా ప్రాంతాల్లోని పరిస్థితులపై పూర్తి అవగాహన వస్తుందని పేర్కొన్నారు.

### టీకాల గురించి..

మాతాశిశు ఆరోగ్యం, సిజేరియన్లు, టీకాలు వేయించుకునే శిశువులు తదితర వివరాలను గ్రామ, సచివాలయాల వారీగా సిద్ధం చేస్తున్నారు. తుపానుల సమయంలో సమయంలో సదరు ప్రాంతాల్లోని హైరిస్క్ గర్భిణులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అవేర్ బాగా ఉపయోగపడుతుందని మంత్రి సత్యకుమార్ వివరించారు.

### ఇతర శాఖలతో అనుసంధానం

ఆర్టీజీఎస్ ఆధ్వర్యంలో నడిచే అవేర్ ప్లాట్‌ఫాం వేదికగా వ్యవసాయ, మత్స్య శాఖలు, పర్యావరణం కాలుష్యం, వాటర్ అండ్ రిజర్వాయర్ మేనేజ్‌మెంటు, శాటిలైటు డేటా బేస్డ్ మానిటరింగ్, డిజాస్టర్ మేనేజ్మెంట్, ఇతర శాఖలతో అనుసంధానం చేశారు.

## ఎన్టీఆర్ మార్గం.. తరతరాలకు ఆదర్శం

**- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



అమరావతి (చైతన్యరథం): దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 30వ వర్థంతి సందర్భంగా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఘన నివాళులు అర్పించారు. తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహానేత ఎన్టీఆర్ అన్నారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన ప్రజానాయకుడు. పేదల గుండె చప్పుడు విన్న నాయకుడు, ప్రజలకు అండగా నిలిచిన యోధుడు ఎన్టీఆర్. రాజకీయాల్లో విలువలు, స్వాభిమానం నింపిన అపూర్వ నాయకుడు. సామాన్యుడి ఆత్మగౌరవానికి గొంతుక ఇచ్చిన మహానుభావుడు ఎన్టీఆర్. తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి బలమైన పునాది వేసిన దూరదృష్టి గల నాయకుడు. ఎన్టీఆర్ చూపిన మార్గం తరతరాలకు ఆదర్శం. ప్రజల సేవే లక్ష్యంగా జీవితాన్ని అంకితం చేసిన నాయకుడికి శతకోటి నివాళులని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## చరిత్రలో చెరగని పేరు ఎన్టీఆర్

**- హోంమంత్రి వంగలపూడి అనిత**



విజయవాడ (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) వర్థంతి సందర్భంగా విజయవాడ క్యాంప్ కార్యాలయంలో హోం మంత్రి వంగలపూడి అనిత ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడిగా వెండితెరను ఏలిన కథానాయకుడిగానే కాకుండా, ప్రజలు మెచ్చిన ముఖ్యమంత్రిగా, పేదల సంక్షేమం కోసం అంకితభావంతో కృషి చేసిన మహానాయకుడిగా ఎన్టీఆర్ చరిత్ర పుటల్లో చెరగని స్థానం సంపాదించుకున్నారని అన్నారు. ప్రభుత్వం అంటే ప్రజలను భయపెట్టే యంత్రం కాదని, ప్రజలకు అండగా నిలిచే వ్యవస్థ అనే భావనను నాటిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అని గుర్తుచేశారు. అలాంటి మహానాయకుడ్ని చూస్తూ తాను ఎదిగానని, ఈ రోజు ఆయన స్థాపించిన తెలుగుదేశం పార్టీలో హోంమంత్రిగా బాధ్యతలు నిర్వహించే అవకాశం లభించడం తన జీవితంలో దక్కిన గొప్ప గౌరవమని మంత్రి అనిత పేర్కొన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ ఆశయాల సాధన కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ సారథ్యంలోని కూటమి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని తెలిపారు. తెలుగు ప్రజల కలలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని మంత్రి అనిత స్పష్టం చేశారు.

## బడుగు బలహీన వర్గాల ఆరాధ్య దైవం ఎన్టీఆర్

- మచిలీపట్నంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి
- ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళి అర్పించిన మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం (చైతన్యరథం): బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అన్న నందమూరి తారక రామారావు ఆశయాల మేరకు అనునిత్యం నడుచుకుంటామని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా కృష్ణా జిల్లా కేంద్రం మచిలీపట్నంలో బస్ స్టాండ్, జిల్లా పరిషత్ కార్యాలయం, హౌసింగ్ బోర్డు కాలనీల వద్ద ఎన్టీఆర్ విగ్రహాలకి ఘనంగా నివాళి అర్పించారు. పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఆ సందర్భంగా మంత్రి రవీంద్ర మాట్లాడుతూ తెలుగు జాతి కోసం,తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారన్నారు. ఆయన ఆశయాల సాధన కోసం అను నిత్యం శ్రమిస్తామన్నారు.బీసీలకు రాజ్యాధికారం, మహిళలకు ఆస్తి హక్కు ఎన్టీఆర్ ఘనత అన్నారు. సంక్షేమ పథకాల ఆద్యుడు ఎన్టీఆర్. సినీ వినీలాకాశంలో ధ్రువతారగా మెరిశారు.ఎన్నో కళాత్మక చిత్రాలతో చరిత్ర సృష్టించిన వ్యక్తి అన్న ఎన్టీఆర్.తెలుగువారి ఆత్మ గౌరవం కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించి.. అనతి కాలంలోనే ప్రజల మద్దతుతో అధికారంలోకి వచ్చారు. ప్రజలిచ్చిన అధికారాన్ని ప్రజలకు మేలు చేయడం కోసమే అంటూ నిత్యం తపించారు. అటువంటి నాయకుని అడుగు జాడల్లో నడవడం, వారి ఆశయ సాధన కోసం పని చేయడాన్ని మించిన నివాళి ఏదీ ఉండబోదని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

కార్యక్రమంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ, గొర్రెపాటి గోపీచంద్, టౌన్ అధ్యక్షులు లోగిశెట్టి స్వామి, మండల అధ్యక్షుడు కాగిత వెంకటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవకు పరమార్థం రక్తదానం

- ఎన్టీఆర్ ఆశయాల సాధనకు కృషి
- రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన మంత్రి సుభాష్

రామచంద్రపురం (చైతన్యరథం): తెలుగుజాతి ఆణిముత్యం మాజీ ముఖ్య మంత్రి నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) వర్ధంతి సందర్భంగా సత్యం వాసంశెట్టి ఫౌండేషన్, మన బాధ్యత ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని మంత్రి వాసంశెట్టి సుభాష్.. డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం రూరల్ మాలపాడు గ్రామంలో ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ, ప్రజల హక్కులు,



ఆత్మగౌరవం, సామాజిక న్యాయమే ఎన్టీఆర్ రాజకీయ సిద్ధాంతమని పేర్కొన్నారు. అటువంటి మహానాయకుడి స్మృతిలో రక్తదాన శిబిరం నిర్వహించడం ప్రజా సేవకు సార్థక రూపమని తెలిపారు. రక్తదానం చేయడం ద్వారా ప్రాణదాతలు కావాలని పిలుపునిచ్చారు. ఇది సమాజానికి అంకితభావంతో చేసే అత్యున్నత మానవీయ కార్యం అని మంత్రి కొనియాడారు. రక్తదానం వల్ల అత్యవసర వైద్య అవసరాలు తీరడమే కాకుండా, దాత ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుందని, ముఖ్యంగా ప్రమాదాలు, ప్రసూతి సమస్యలు, శస్త్రచికిత్సలు వంటి సంక్షోభ సందర్భాల్లో రక్తదానం ప్రాణాధారమవుతుందని మంత్రి వివరించారు. యువత, పార్టీ శ్రేణులు, సామాజిక కార్యకర్తలు విస్తృతంగా రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ బాటలో ప్రజల కోసం పని చేయడమే నిజమైన రాజకీయ సేవ అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొని రక్తదానంచేసి ఎన్టీఆర్‌కు ఘననివాళులు అర్పించారు.

# నిండైన తెలుగు జాతికి ప్రతీక ఎన్టీఆర్

## వర్ధంతి సభలో ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి నివాళి



రాజవొమ్మంగి, (చైతన్యరథం): తెలుగుఖ్యాతిని ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చిన మహోన్నత శక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావుదే అని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి పేర్కొన్నారు. రాజవొమ్మంగి మండలకేంద్రంలో ఏపీఐఐసీ డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు అధ్యక్షతన ఆదివారం తెదేపా వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు జాతికి ఒక మరువలేని చిరస్థాయి స్వరమని కొనియాడారు. ఆయన అప్పటికే రాజకీయంలో ఎదురులేని శక్తిగా ఉన్న రాజకీయపార్టీలను మట్టికరిపించి తెలుగుదేశంపార్టీ ని స్థాపించి ఆనతికాలంలోనే పసుపు జెండా ను రెప రెపలాడించిన చరిత్ర ఆయనకే సొంతం అన్నారు. ఆయన కోట్లాది తెలుగు ప్రజలకు "- ఎంటీవోడు , మహిళలకు "అన్నగార గా పెరుగాంచిన ఘనమైన నాయకుడని అన్నారు. తెలుగునాట ఎన్టీఆర్ సినిమా అన్న భావనకే ప్రతీకగా మారిపోయారని కొనియాడారు. శ్రీరాముడు, శ్రీకృష్ణుడి పాత్రలు వెండితెరపై మరే పాత్ర అయినా సాక్షాత్తు ఆవిష్కరించే తీరు చిరస్మరణీయమన్నారు,ఆయా పాత్రలు తెలుగు ప్రజల సామూహిక సాంస్కృతిక చైతన్యంలో శాశ్వత కీర్తి ప్రతిష్టలు సంపాదించి పెట్టినట్లు పేర్కొన్నారు. ఎన్టీఆర్ కన్నుమూసి ముప్పై ఏళ్ల తరువాత కూడా, ఆయన చేపట్టిన అనేక చిరస్థాయి సంస్కరణలు శాశ్వతముగా అజరామరం మైనవవిగా చరిత్రలో నిలిచి పోయాయన్నారు. పలువురు వక్తలు మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు ప్రజల ఆరాధ్య దైవం అని కొనియాడారు. అలాగే ఇటీవల కాలంలో తెదేపా జాతీయ కార్యదర్శి, విద్య, శాఖల మంత్రి నారా లోకేష్ ద్వారా ఉత్తమ కార్యకర్తగా అవార్డు అందుకున్న అద్దేపల్లి చిన్నారావుకి ప్రశంసాపత్రం అందజేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు,పండ్లు పంపిణీ చేశారు. అనంతరం అనారోగ్యంతో ఉన్న రాజవొమ్మంగి సీనియర్ నాయకులు జెట్టి అప్పారా పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని ఆత్మస్థైర్యం నింపారు. ఎలాంటి ఇబ్బంది ఉన్నా తన దృష్టిలో పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో గొల్లపూడి పెద్దిరాజు, లోతా లక్ష్మణరావు, ముప్పన దింజ కేశవ, గట్టి మాణిక్యం, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ముప్పన సావిత్రి, సీనియర్ నాయకులు దంతులూరి శివాజీ రాజు, మండలపార్టీ ప్రధాన కార్యదర్శి వాసంశెట్టి గంగాధర్, కె. సత్య సుందరం, విశ్రాంత ఉపాధ్యాయులు వజ్రపు అప్పారావు, ఎమ్ మోహన్ అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




# ఎన్టీఆర్ ఆశయాల బాటలోనే టీడీపీ పాలన

కురుపాం, (చైతన్యరథం):గుమ్మలక్ష్మీపురం కురుపాం మండలాలలో తెలుగుదేశ పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు దివంగత నందమూరి తారక రామారావు వర్ధంతి పురస్కరించుకుని కురుపాం నియోజకవర్గం గుమ్మలక్ష్మీపురం మండలం ఎల్విన్ పేట జంక్షన్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి, కురుపాం మండల కేంద్రంలో గాంధీనగర్ జంక్షన్ వద్ద విగ్రహానికి మరియు పార్టీ ఆఫీస్ వద్ద ఉన్న ఎన్టిఆర్ గారి విగ్రహాలకు పూలమాల వేసి ఘననివాళి అర్పించే కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శ్రీమతి తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నందమూరి తారక రామారావు ఆశయాలు, ఆదేశాలకు తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ కట్టుబడి ఉంటుందని తెలిపారు. ఎన్టీఆర్ చూపిన మార్గంలో ప్రజల కోసం పనిచేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుమ్మలక్ష్మీ పురం కురుపాం మండల వివిధ హోదాలో ఉన్న కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆంధ్రులకు సంక్షేమాభివృద్ధి పాలన అందించిన ఆరాధ్యుడు ఎన్టీఆర్

విజయవాడ, (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గంలోని దూండి రాకేష్ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఆయన వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దూండి రాకేష్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి ఎంతో పాటుపడిన నాయకుడు నందమూరి తారక రామారావని తెలిపారు. కొనసాగింపుగా నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్ కూడా ఆ ప్రగతి ఫలాలను ప్రజలకు



అందేలా కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దూండి రాకేష్‌తో పాటుగా వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అరుణ్ కుమార్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యవర్గ సభ్యులు నరసింహారావు, పశ్చిమ నియోజకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇందుకూరు యువరాజ్, వాణిజ్య విభాగం కార్యవర్గ సభ్యులు, పశ్చిమ నియోజకవర్గ ఐటీడీపీ స్పోక్స్ పర్సన్ కే ఎలివి సతీష్ కుమార్, పశ్చిమ నియోజకవర్గ రాజ సెల్ ఉపాధ్యక్షులు పల్లెపోగు ప్రసాద్,పశ్చిమ నియోజకవర్గంలోని వివిధ డివిజన్ల అధ్యక్షులు వివిధ సంఘాల నాయకులు, వర్తక ప్రముఖులు పాల్గొన్నారు.

# సంక్షేమ పాలనకు ఆద్యుడు ఎన్టీఆర్

## రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ నివాళులు

రాజమహేంద్రవరం, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు పేరు వినబడగానే సంక్షేమ పథకాలకు ఆద్యులు అని తెలుగు ప్రజలందరికీ గుర్తుకు వస్తుందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు... పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఒక్క తెలుగువారే అసంభవాన్ని సంభవం చేయగలరని, తెలుగు పౌరుషం దావాగ్నిలా ప్రజ్వరిల్లి అక్రమాలు, అన్యాయాలను దహించగలదని మన ఎన్టీఆర్ రుజువు చేశారని అన్నారు. తెలుగు జాతి పేరు వింటేనే గుర్తొచ్చే తొలి నాయకుడు ఎన్టీఆర్.... తెలుగు ఆత్మగౌరవం అనేది ఆయనే... "రైతు కుటుంబంలో పుట్టి తెలుగు సినిమా చరిత్రలో శిఖరాగ్రానికి ఎదిగిన ఘనత ఆయనదని కొనియాడారు. పార్టీ పెట్టి తొమ్మిది నెలల్లో ముఖ్యమంత్రి అయిన రికార్డు కూడా ఆయనకే సొంతమన్నారు. వెండితెర, రాజకీయాలను రెండూ ఏలిన ఏకైక నాయకుడు దేశ చరిత్రలో ఎన్టీఆర్ లాంటి మరొకరు లేరన్నారు. ఏ రంగమైనా, ఆయన



అడుగుపెట్టిన చోట సువర్ణాధ్యాయమే రాసారని పేర్కొన్నారు.

### సంస్కరణలు

ఎన్టీఆర్ తెలుగు వారి జీవితాల్లో శాశ్వత ముద్ర వేసుకున్నారని అన్నారు. 1983-89 మధ్య ఎన్టీఆర్ ముఖ్యమంత్రి పాలనలో అధికార వికేంద్రీకరణ, మహిళా సాధికారత, పేదల సంక్షేమం వంటి విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని గుర్తు చేసిన ఎమ్మెల్యే శ్రీనివాస్... ఈ సంస్కరణలు తెలుగు ప్రజల జీవితాల్లో శాశ్వత ముద్ర వేశాయని అన్నారు. దేశవ్యాప్తంగా సంక్షేమ పాలనకు ఆద్యుడిగా పేరుపొందారని ప్రస్తావించారు.

### అధికార వికేంద్రీకరణ


పటేల్-పట్వారీ వ్యవస్థ రద్దు చేసి మండల వ్యవస్థ (రెవెన్యూ మండలాలు, మండల పరిషత్‌లు) ప్రవేశపెట్టారు. జిల్లా, మండల పరిషత్‌లు, నగరపాలక సంస్థల్లో ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించారన్నారు. దేశంలో తొలిసారి మహిళలకు ఆస్తిలో సమాన హక్కు (1984 చట్టం) కల్పించారని గుర్తు చేశారు. విద్య, ఉద్యోగాల్లో 30% రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలు చేశారన్నారు.

### పేదల సంక్షేమం

కిలో రూ.2 బియ్యం, వృద్ధులు-వితంతువులకు రూ.30 పెన్షను, మధ్యాహ్న భోజనం, నిరుపేదలకు భూవసతి, ఇళ్ల నిర్మాణానికి రూ.6 వేల సహాయం ప్రారంభించారని... బలహీన వర్గాల రిజర్వేషన్లు 25 నుంచి 44%కి పెంచారన్నారు. గిరిజనులకు భూమి, ఉద్యోగాలు, వైద్య సేవలు కల్పించారని గుర్తు చేశారు. ఎన్టీఆర్ తెలుగు వారి గుండెల్లో ఎప్పటికీ కొలువై ఉంటారని.... ఆయన ఆదర్శాలు తమకు మార్గదర్శకాలు," అని ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ వారి బాటలోనే నడుస్తూ ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిత్యం ప్రజల సంక్షేమం... రాష్ట్రాభివృద్ధి కోసం ఏం చేయాలో అనే తపనతో పని చేస్తున్నారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జగ్గంపేటలో ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి

**రక్తదాన శిబిరం ఏర్పాటుచేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్**



జగ్గంపేట, (చైతన్యరథం): జగ్గంపేటలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ముఖ్య అతిథులుగా హాజరై ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. జగ్గంపేట సెంటర్లో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. జగ్గంపేటటీడీపీ కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 150 మంది టీడీపీ నాయకులు, రక్తదానం చేయగా ఈ రక్తాన్ని కాకినాడ శ్రీ యువసేన రక్త నిధి కేంద్రం సతీష్ ఆధ్వర్యంలో రక్తాన్ని సేకరించారు. రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు రక్తాన్ని ఇచ్చి శిబిరాన్ని ప్రారంభించారు. తాళ్లూరు వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్, ఎన్టీఆర్ వీరాభిమాని దాపర్తి సీతారామయ్య స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే ఒక ధ్రువతార ఎన్టీఆర్ కోల్పోయి 30 సంవత్సరాలు గడిచిందని ఆయన తెలుగు ప్రజల గుండెల్లో ఉన్నారని ఆయన వర్ధంతి సందర్భంగా సేవలను గుర్తించి ప్రతి పంపించే విధంగా నడుచుకోవాలని ఆదివారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. 150 మంది రక్తదానం చేశారని ఇటువంటి మహనీయుడు ఆత్మ కు శాంతి చేకూరాలని ఆయన ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో అడపా భరత్, ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, బస్వా వీరబాబు, అడబాల భాస్కరరావు, ఉంగరాల రాము, కొత్త కొండబాబు, పోతుల మోహనరావు, వీరం రెడ్డి కాశిబాబు, పిల్ల చంటిబాబు, తోట రవి, కుంచె రాజా, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, బుర్రి సత్తిబాబు, తోట గాంధీ, కంటిపూడి సత్యనారాయణ, నీలం శ్రీను, అనుకూల శ్రీకాంత్, క్లీన్ అండ్ బ్యూటిషన్ కార్పొరేషన్ డైరెక్టర్ గెద్దాడ సత్యవేణి, మండల మహిళా అధ్యక్షురాలు నకిరెడ్డి సూర్యవతి నాలుగు మండలాల నుంచి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



శాంతినగర్‌లోని సీకోటి అప్పలకొండ నివాసంలో నిర్వహించిన స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి కార్యక్రమంలో పేదలకు వస్త్రాలు పంపిణీ చేసిన శాసనసభ్యులు వనమాడి కొండబాబు, శాసనమండలి సభ్యులు పేరాబత్తుల రాజశేఖర్



స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఉంగుటూరు మండలం గోపాలపురం గ్రామంలో స్వర్గీయ ఎన్ టి ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం కుటుంబ సభ్యులు నాయకులు, కూటమి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్



నూజివీడు, (చైతన్యరథం): ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ ఎంపీ మాగంటి వెంకటేశ్వరరావు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన మెగా బ్లడ్ క్యాంప్, పులిహోర పంపిణీ కార్యక్రమాల్లో బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన మహానాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. కేవలం తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చి సంక్షేమం,అభివృద్ధికి దిశానిర్దేశం చేసిన అపూర్వ నాయకుడు ఆయనన్నారు. రెండు రూపాయల కిలో బియ్యం పథకం, మహిళలకు ఆస్తి హక్కు, బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ చైతన్యం తీసుకువచ్చిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు. ఎన్టీఆర్ ఆశయాలు, వారసత్వాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి మార్గంలో కొనసాగిస్తున్నారని, అదే బాటలో యువ నాయకుడు నారా లోకేష్ రాష్ట్రాన్ని ఐటీ, ఏఐ రంగాల్లో ముందుకు తీసుకెళ్తున్నారని మంత్రి తెలిపారు.



పోలవరం మండలం వించిపేటలో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిన ట్రైకార్ చైర్మన్, పోలవరం నియోజకవర్గం ఇంచార్జ్ బొరగం శ్రీనివాసులు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ గుబ్బ రాంబాబు, గ్రామ కమిటీ అధ్యక్షులు ఇల్ల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పాలనకు ఆద్యుడు ఎన్టీ రామారావు

**మాజీమంత్రి, టీడీపీ సీనియర్‌నేత యనమల రామకృష్ణుడు నివాళి**



తుని, (చైతన్యరథం): తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకుడు దివంగత ముఖ్యమంత్రి, నందమూరి తారక రామారావుకు తెలుగు దేశం పార్టీ సిద్దాంత కర్త పోలిట్ బ్యూరో సభ్యులు, మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు ఘన నివాళి అర్పించారు. ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని తేటగుంట క్యాంప్ కార్యాలయంలో సీనియర్ నేతలు యనమల రాజేష్, చింతంనీడి అబ్బాయి లతో మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు స్వర్గీయ తారక రామారావుకు విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈసందర్భంగా యనమల మాట్లాడుతూ ఆర్థిక,రాజకీయ సామాజిక అసమానతలను రూపుమాపేందుకే ఎన్టీఆర్ తెలుగుదేశం దేశం పార్టీని స్థాపించి నవమాసాల్లోనే అధికారాన్ని అందిపుచ్చుకున్నారన్నారు. పేదలకు సంక్షేమ ఫలాలు పరిచయం చేసిన ఎన్టీఆర్ బడుగ బలహీనవర్గాల ఆశాజ్యోతన్నారు. అనేక విప్లవాత్మకమైన సంస్కరణలు తీసుకొచ్చిన ఎన్టీఆర్ మహిళలకు ఆస్తి సమాన హక్కు, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించారన్నారు. కూడు,గూడు బట్ట నినాదంతో కిలో రెండు రూపాయల పథకం,జనతా వస్త్రాలు, పక్కా గృహాలు వంటి పథకాలను అందించిన ఎన్టీఆర్ పేదల హృదయాల్లో చిరస్మరణీయుడుగా నిలిచారన్నారు.

# ప్రజాసేవలో స్ఫూర్తి ప్రదాత ఎన్టీఆర్

దెందులూరు, (చైతన్యరథం): "రాష్ట్ర రాజకీయాల్లో చైతన్యం కలిగించి తమలాంటి ఎంతో మందిని ప్రజాప్రతినిధులుగా తీర్చిదిద్ది ప్రజా సేవలో స్ఫూర్తి నింపిన మహనీయుడు స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు అని, ఆయన తెలుగు వారిగా జన్మించటం మన తెలుగు ప్రజలకు గర్వకారణమని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ నివాళులు అర్పించారు. విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు వర్ధంతిని పురస్కరించుకొని దెందులూరు నియోజకవర్గంలోని పెదవేగి మండలం దుగ్గిరాల గ్రామం, దుగ్గిరాల కూడలి, దొండపాడు కమ్యూనిటీ హాల్ సెంటర్, దెందులూరు మండలం దెందులూరు గ్రామంలోని ఎన్టీఆర్ సర్కిల్ సహా పలు గ్రామాల్లో అన్న ఎన్టీఆర్ విగ్రహాలకు పూల మాల వేసి ఘన నివాళులు అర్పించి వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఏలూరు ఫైర్ స్టేషన్ సెంటర్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటితో కలిసి అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేశారు. వృద్ధులకు, మహిళలకు పండ్లు పంపిణీ చేశారు.



# తెలుగుజాతి గుండె చప్పుడు ఎన్టీఆర్

## గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము నివాళులు



గుడివాడ, (చైతన్యరథం): ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న అన్న ఎన్టీఆర్ తెలుగు జాతి గుండె చప్పుడని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కొనియాడారు. ఎన్టీఆర్ స్ఫూర్తితోనే గుడివాడ అభివృద్ధిలో ముందు సాగుతున్నానని ఆయన పేర్కొన్నారు.గుడివాడ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ ఎన్టీఆర్ 30వ వర్ధంతి కార్యక్రమాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే రాము కూటమి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వర్ధంతి కార్యక్రమంలో భాగంగా బైపాస్ రోడ్డులోని షాదీఖానాలో వెనిగండ్ల ఫౌండేషన్ ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో లెజెండరీ బ్లడ్ డొనేషన్ క్యాంప్, మెగా వైద్య శిబిరాలను నిర్వహించారు.స్వయంగ రక్తదానం చేస్తూ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శిబిరాన్ని ప్రారంభించి, రక్తదాతలను ఉత్సాహపరిచారు. ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ ఎందరిలోనో స్ఫూర్తి నింపిన ఎన్టీఆర్ గుడివాడ వాసి కావడం గర్వకారణం అన్నారు. 30 ఏళ్లు గడిచిన తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న గొప్ప వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అభివృద్ధి,సంక్షేమం చేస్తుంటే, భువనేశ్వరి నేతృత్వంలోని ఎన్టీఆర్ ట్రస్ట్ ప్రజలకు సహాయంగా ఎన్నో కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా నిర్వహిస్తున్నారన్నారు. కృష్ణా జిల్లా టిడిపి అధ్యక్షుడు వీరంకి గురుమూర్తి మాట్లాడారు. ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే రాము కూటమి నాయకులు పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. శిబిరంలో, పెద్దేశ్వర హెల్త్ కేర్ సెంటర్, హెచ్ సి జి క్యాన్సర్ హాస్పిటల్, స్కిన్ స్పెషలిస్టులు, ఐ స్పెషలిస్టులు, తదితర వైద్య నిపుణులు చికిత్సలు అందించారు.ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, కృష్ణా జిల్లా టిడిపి అధ్యక్షుడు వీరంకి గురుమూర్తి, గుడివాడ జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్,మార్కెట్ యార్డ్ చైర్మన్లు చాట్రగడ్డ రవికుమార్, పొట్లూరి రవి, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు,గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు,రూరల్ మండల వాసే మురళి, నందివాడ మండల అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు,టిడిపి నాయకులు లింగం ప్రసాద్, చేకూరు జగన్మోహన్రావు, కంచర్ల సుధాకర్,కొడాలి రామరాజు, పంద్రాజు సాంబయ్య, షేక్ ఇబ్రహీం, నేరుసు కాశి, గోకవరపు సునీల్, షేక్ జానీ, సయ్యద్ జబీన్, షేక్ హర్షతునిసా,వి.సంధ్య,గొర్ల శ్రీలక్ష్మి, సిరిపురపు తులసీరాణి,వంగపండు ఆదినారాయణ,జనసేన జిల్లా కార్యదర్శి కోదమల గంగాధర్ , నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన టిడిపి నాయకులు, తెలుగు మహిళలు, తెలుగు యువత, పెద్ద సంఖ్యలో కూటమి శ్రేణులు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా మంగళగిరి ఎన్టీఆర్ భవన్‌లో రక్తదానం

## వల్లూరి కిరణ్‌ను అభినందించిన సీఎం చంద్రబాబు

అమరావతి, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) వర్ధంతి సందర్భంగా మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్ లో రక్తదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వల్లూరి కిరణ్ రక్తదానం చేసి సేవాభావాన్ని చాటుకున్నారు. రక్తదానం అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా వల్లూరి కిరణ్ సర్టిఫికెట్ స్వీకరించారు. ఎన్టీఆర్ ఆశయాలకు స్ఫూర్తిగా రక్తదానం చేయడం గర్వంగా ఉందని, రక్తదానం ద్వారా అనేకమంది ప్రాణాలను కాపాడవచ్చని, ఇది ఎన్టీఆర్‌కు ఇచ్చే నిజమైన నివాళి అని వల్లూరి కిరణ్ తెలిపారు.

# తెలుగుఖ్యాతి దివ్యతేజం ఎన్టీఆర్

## పల్నాడు టీడీపీ అధ్యక్షుడు జాన్ సైదా

నరసరావుపేట, (చైతన్యరథం): పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు షేక్ జాన్ సైద గారు, శాసనసభ్యులు చదలవాడ అరవింద్ బాబు , పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జాన్ సైదా మాట్లాడుతూ.. తెలుగుఖ్యాతిని ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చిన మహోన్నత శక్తి, తెదేపా వ్యవస్థాపకులు మాజీ ముఖ్య మంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావుదే అని పేర్కొన్నారు. ఎన్టీఆర్ తెలుగు జాతికి ఒక మరువలేని చిరస్థాయి స్వరమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి నల్లపాటి రాము గారు, రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు కడియాల వెంకటేశ్వరరావు గారు, రాష్ట్ర విభిన్న ప్రతిభావంతులు పూదోట సునీల్, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ సాతులూరి కుమార్, నాయకులు మన్నాన్ షరీఫ్, మొండితోక రామారావు, రాయల శ్రీనివాసరావు, ఓగిరి వెంకటేశ్వర్లు, గట్టుపల్లి సత్యనారాయణ, మహమ్మద్ రఫీ, కనుమూరి అనంత లక్ష్మి, కోసూరి రాధిక, ఉడతా రాజ్యలక్ష్మి, దావల రవికుమార్, అప్పిశెట్టి వెంకటేశ్వర్లు, షేక్ అలీ భాష తదితర నాయకులజ్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# తెనాలిలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

తెనాలి (చైతన్యరథం): తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన మహానాయకుడు దివంగత నందమూరి తారకరామారావు అని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ అన్నారు. గుంటూరు జిల్లా తెనాలిలో స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో మార్కెట్ సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గుంటూరు జెడ్పీ చైర్‌పర్సన్ హెన్రీ క్రిస్టినా, తెనాలి టౌన్ టీడీపీ అధ్యక్షుడు ఖుద్దూస్, పార్టీ నాయకులు కావూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# కాకినాడలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

కాకినాడ, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి 30వ వర్ధంతి సందర్భంగా, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి హాజరైన కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, ఎమ్మెల్సీలు పేరాబత్తుల రాజశేఖర్, కర్రి పద్మశ్రీ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, భక్తిశ్రద్ధలతో అంజలి ఘటించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ "తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచ నలుమూలలా చాటిచెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి ఏసుదాసు, మల్లిపూడి వీరు, గదుల సాయిబాబా, తుమ్మల రమేష్, గ్రంధి బాబ్జీ, పంతాడి రాజు, పలివెల రవి, ఎం.డి. ఖాన్, రహీం, మెంటారావు, చప్పిడి వెంకటేశ్వరరావు, నూరుకుర్తి వెంకటేశ్వరరావు, దేవు వెంకన్న, భీమ బత్తుల సత్యనారాయణ , చింతలపూడి రవి మరియు ఇతర పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# తెలుగుప్రజల ఆరాధ్యదైవం ఎన్టీఆర్

గుంటూరు, (చైతన్యరథం): తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ఆకాశమంత ఎత్తులో నిలబెట్టేందుకు పోరాటం చేసిన ఎన్టీఆర్ మనందరికీ ప్రాతఃస్మరణీయుడని టీడీపీ గుంటూరు జిల్లా ఎస్టీ సెల్ ప్రధానకార్యదర్శి మేడారామకృష్ణ నివాళులర్పించారు. కిలో రెండు రూపాయల బియ్యం, సామాజిక భద్రతా పింఛన్లు, పక్కా ఇళ్ల నిర్మాణం, రైతుకు విద్యుత్, మండల వ్యవస్థతో స్థానిక స్వపరిపాలన, ఆడబిడ్డలకు ఆస్తిలో హక్కు, రాయలసీమకు సాగు, తాగునీటి ప్రాజెక్టులు లాంటి అనితరసాధ్యమైన సంక్షేమ అభివృద్ధి పథకాలతో చరిత్ర గతిని మార్చిన ఉమ్మడి రాష్ట్రాలలో ఒక ఎన్టీఆర్ మాత్రమేనని అన్నారు.



# కొవ్వూరులో ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళులు

కొవ్వూరు, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా కొవ్వూరులో బస్ స్టాండ్ వద్ద విజయ విహార్ సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి కొవ్వూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టుమెన్ కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కంఠమణి రామకృష్ణ, కూటమి, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఆదివారం దేవరపల్లి లో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి నివాళులర్పించి మండల నాయకులు నిర్వహించిన బ్లడ్ క్యాంప్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు విచ్చేశారు. కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక డాక్టర్ ఎన్టీఆర్



ఒంగోలు, (చైతన్యరథం): టీడీపీ కార్యాలయంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు గారి ఆధ్వర్యంలో అన్న ఎన్టీఆర్ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. "రక్తదాన శిబిరం"ను శాసనసభ్యులు జనార్దన్ ప్రారంభించారు. టీడీపీ కార్యాలయం నందు ఎన్టీఆర్ మరియు ఆంజనేయులు గారి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగినది, పార్టీ కార్యాలయం నందు 12వేల మందికి పైగా అన్నదానం కార్యక్రమం ఏర్పాదు చేయడం జరిగినది. తదుపరి పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన వర్ధంతి సభలో పాల్గొని జనార్దన్ గారు మాట్లాడుతూ తెలుగుజాతికి కీర్తిని తెచ్చి తెలుగు వారందరికీ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన మహనీయుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని అన్నారు. సినీ రంగంలోనే కాక నిజ జీవితంలో కూడా నిజమైన నాయకుడిలా నిలబడ్డ వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. రంగులు పూసుకునే వ్యక్తి రాజకీయాల్లోకి వచ్చారని ఎన్టీఆర్ ను హేళన చేశారని, కానీ ఆయనే తెలుగు రాష్ట్ర రాజకీయ ముఖ చిత్రాన్నే మార్చేశారని గుర్తు చేశారు, ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు, పేదలకు కూడు, గూడు, గుడ్డ వంటి సంస్కరణలు తెచ్చి పెట్టారన్నారు.



స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి సందర్బంగా కనిగిరి మండలం నందనమారెళ్లలో ఆయన విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఒంగోలు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, పాల్గొన్న నాయకులు

# దర్శిలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



దర్శి, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఆదివారం దర్శి పట్టణం గడియార స్థంభం వద్ద స్వర్గీయ నందమూరి తారకరామారావు నారపుశెట్టి శ్రీరాములు విగ్రహాలకి దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌తో పాటు మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి ఏఎంసి చైర్మన్ దారం నాగవేణి, సుబ్బారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య పూలమాల వేసి నివాళులు అర్పించారు. తదుపరి దర్శి పట్టణం లోని పి. జి. ఎన్. కాంప్లెక్స్‌లో దర్శి మండల టౌన్ టీడీపీ నాయకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో దర్శి మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ళ మారెళ్ళ వెంకటేశ్వర్లు, దర్శి టౌన్ టిడిపి అధ్యక్షులు పుల్లలచెరువు సత్యనారాయణ (చిన్న), మున్సిపల్ వైస్ చైర్మన్ గర్నిపూడి స్టివెన్, మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డ్ అధ్యక్షులు, ఒంగోలు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు కాట్రాజు నాగరాజు, శోభరణి, సుభాని, వల్లెపు నారాయణ, సానే సుబ్బయ్య, కర్ణ శ్రీను, సంగ తిరుపతిరావు, మండల ఐ. టిడిపి అధ్యక్షులు పత్తిపాటి అంజి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, నీటిసంగం అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్ బూత్ ఇన్చార్జీలు గ్రామపట్టి అధ్యక్షులు వివిధ హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు, శ్రేణులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ 30వ వర్ధంతి సందర్భంగా గిద్దలూరు నియోజక వర్గం శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి అన్నగారు ఏర్పాటు చేసిన మెగా రక్తదాన కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేసిన బేస్తవారిపేట టీడీపీ నాయకుడు యాలం వెంకటేశ్వర్లు, కార్యక్రమంలో చెట్టి చర్ల మాజీ సర్పంచ్ తీగి రెడ్డి భూపాల్ రెడ్డి, కంభం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బత్తుల గంగయ్య యాదవ్ పాల్గొన్నారు

## ఆదర్శ పురుషుడు ఎన్టీ రామారావు



నెల్లూరు, (చైతన్యరథం): స్వర్గీయ నందమూరితారకరామారావు 30వ వర్ధంతి సందర్భంగా 47వ డివిజన్ మాజీ కార్పోరేటర్ ధర్మవరం సుజాతరావు ఆధ్వర్యంలో లక్షీగుప్తాపార్క్ సెంటర్ ఎన్టీఆర్ చిత్రపటానికి టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు, డివిజన్ ఇంచార్జ్ డాక్టర్ గణేష్ పొలిటికల్ టీం పూలమాలలు వేసి ఘన నివాళులు ఆర్పించారు. ప్రధాన కార్యదర్శి కల్వకుంట, భాస్కర్, అద్దంకి చంద్రశేఖర్, ధర్మవరం సందీప్, సిద్ధకళాచారి, నాగార్జున, కృష్ణా మునికృష్ణ, వీరమల్లు చంద్ర, కల్వకుంట సుధా, మహిళా టీం అలేఖ్య, బెల్లంకొండ తుల, సారిక, నాగలక్ష్మి, రత్నమ్మ సుహాసిని, వలిపి రాజేశ్వరి, జిల్లెల్ల లక్ష్మీదేవి, పట్నం కవిత, బి, రమేష్, మురళి రెడ్డి, ముని కుమార్, ఈశ్వరి బాయి తదితరులు పాల్గొన్నారు



గిద్దలూరులో ఎన్టీఆర్ వర్ధంతి సందర్బంగా రక్త దానం చేసిన యాలం వెంకటేష్, దూదేకుల నాగూరు, శ్రీకాంత్,చెట్టిచర్ల మాజీ సర్పంచి తీగి రెడ్డి భూపాల్ రెడ్డి, కంభం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బత్తుల గంగయ్య యాదవ్



పాముదు మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్‌కు ఘన నివాళి అర్పించిన కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమాశ్రీనివాస్, బొల్లా నరసింహారావు తదితరులు

# గిద్దలూరులో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

## ఎమ్మెల్యే ముత్తుముల పిలుపుతో రక్తదానం చేసిన 312 మంది తెలుగుతమ్ముళ్లు



గిద్దలూరు, (చైతన్యరథం): తెలుగు జాతి గర్వించదగ్గ నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతి వేడుకలు గిద్దలూరు పట్టణంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. స్థానిక శాసనసభ్యుడు ఏపీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యుడు ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు, సేవా కార్యక్రమాలతో హోరెత్తాయి. ముందుగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్ అని, పేదల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని" కొనియాడారు. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తం చేసిన మహనీయుడు ఎన్టీఆర్ అని ఆయన వ్యాఖ్యానించారు. ఎన్టీఆర్ వర్ధంతిని పురస్కరించుకుని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి గారు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన లెజెండరీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్ కార్యక్రమానికి నియోజకవర్గ ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఎమ్మెల్యే పిలుపు మేరకు సుమారు 312 మంది యువకులు, పార్టీ కార్యకర్తలు అభిమానులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. కార్యక్రమంలో జనసేన ఇన్ఛార్జ్ బెల్లంకొండ సాయిబాబు, మండల పార్టీ అధ్యక్షులు, మార్కెట్ యార్డ్ చైర్మన్లు, జడ్పీటీసీ సభ్యులు, సొసైటీ బ్యాంకు చైర్మన్లు, సర్పంచులు, పట్టణ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఏర్పాటు చేసిన మెగా రక్తదాన కార్యక్రమంలో రక్తదానం చేసిన బేస్తవారిపేట మండల టీడీపీప్రధాన కార్యదర్శి గుంటక నరసింహ యాదవ్

# తెలుగు తరాలకు తరగని వెలుగు

## స్వర్గీయ ఎన్టీఆర్‌కు నివాళులర్పించిన మంత్రి సవిత



పెనుకొండ, (చైతన్యరథం): తెలుగు జాతి గౌరవానికి ప్రతీక ఎన్టీఆర్ మంత్రి సవిత తెలిపారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా పెనుకొండలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ తెలుగు ప్రజల హృదయాల్లో చిరంజీవిగా నిలిచిన మహానాయకుడు" అన్నారు. తెలుగుదేశం పార్టీ శ్రామికుడి చెమటలో, కార్మికుడి కరిగిన కండలల్లో, రైతు–కూలీల రక్తంలో, నిరుపేదల కన్నీటిలో, కష్టజీవుల కంటి మంటల్లో పుట్టిందని తెలిపారు. "తెలుగుదేశం ఆశీర్వదించండి" అంటూ ఆయన పిలుపు సంచలనం సృష్టించిందన్నారు.పురాణ పురుషుల పాత్రలు ధరించి కలియుగ దైవంగా ప్రతి ఇంటి ఆరాధ్యుడైన నటుడు, రాజకీయ నేతగానూ అభిమానించబడ్డారు. కృష్ణుడు, రాముడు ఎలా ఉంటారో తెలియని వారికి ఆయనే సాక్షాత్కారం. నాయకుడంటే ఇలా ఉంటాడని పాలించి చూపించారన్నారు. తరతరాలకు తెలుగు వెలుగును అందించిన యుగపురుషుడన్నారు. ఆయన ఆశయాలు, ఆలోచనలు ఎప్పటికీ సజీవమే!ఏపీలోనే కాదు, దేశ రాజకీయాల్లోనూ ఎన్‌టీఆర్ ఒక సంచలనమని, ఎన్టీఆర్ నుంచి యువత ఎంతో నేర్చుకోవాలని మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# టీడీపీలో చేరిన వైసీపీ నేతలు

## కండువా కప్పి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి

మడకశిర, (చైతన్యరథం): మడకశిర పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో హరే సముద్రం పంచాయతీ ఉప్పర్లపల్లి గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు రంగస్వామి, హనుమత్ రాయప్ప, నాగరాజు, రంగప్ప నాగలింగప్ప, రామకృష్ణప్ప వీరితోపాటు 10 కుటుంబాలు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నాయకులు పాల్గొన్నారు.

# తెలుగు తరాలకు గర్వకారణం ఎన్టీఆర్

## టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ నివాళి



ధర్మవరం, (చైతన్యరథం): రాష్ట్రంలో విగ్రహాలు ఉండగలిగే స్థాయి ఉన్న వ్యక్తులు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, టీడీపీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ మాత్రమేనని ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. పట్టణంలోని గాంధీ నగర్‌లోని టీడీపీ కార్యాలయంలో శ్రీరామ్ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయం నుంచి ఎన్టీఆర్ విగ్రహం వరకు వందలాది మంది నాయకులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అక్కడ ఎన్టీఆర్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కొత్తపేటలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి కూడా పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గతరాత్రి ధర్మవరం పట్టణంలోని కాలేజ్ గ్రౌండ్‌లో ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నాటక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక మార్పు చూపించిన నాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు. ఆ రోజు ఉన్న పరిస్థితుల్లో తెలుగు ప్రజల ఆత్మ గౌరవం కోసం పార్టీని స్థాపించి తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి తీసుకొచ్చారన్నారు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా దేశంలో ప్రతి ఒక్కరికి సమాన హక్కులు కల్పించారన్నారు. ఆయన కలలు కన్న విధంగా సమాజంలో ప్రతి ఒక్కరికి సమాన స్థానం ఉండాలని ఎన్టీఆర్ పరితపించారన్నారు. తెలుగు రాష్ట్రాల్లో చాలామంది నాయకులకు ఆయన రాజకీయ అవకాశాలు కల్పించారని, వారున్న స్థానానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎన్టీఆర్ కారణమని గర్వంగా చెప్పుకుంటారన్నారు.




# చిరస్మరణీయుడు ఎన్టీఆర్

## ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ

గుంటూరు, (చైతన్యరథం): నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా గుంటూరు జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ గుంటూరు జిల్లా అధ్యక్షులు పిల్లి మాణిక్యరావుతో కలిసి పాల్గొన్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రక్తదానం చేసిన వారికీ సర్టిఫికేట్స్ అందజేశారు. ఈ సందర్భంగా మన్నవ మోహనకృష్ణ గారు మాట్లాడుతూ... "ఎన్టీఆర్ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని రాజకీయ స్థాయికి తీసుకెళ్లిన మహానాయకుడు, పేదల సంక్షేమమే ధ్యేయంగా ఆయన అమలు చేసిన కార్యక్రమాలు నేటికీ ప్రజల హృదయాల్లో జీవిస్తున్నాయని మన్నవ అన్నారు. సామాన్యుడికి అధికారం, గౌరవం కల్పించడమే ఆయన జీవిత లక్ష్యం. ఎన్టీఆర్ చూపిన ఆశయాలు, సిద్ధాంతాలే నేటి తరానికి మార్గదర్శకమన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుచుకుంటూ ప్రజల కోసం నిరంతరం పనిచేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని మన్నవ మోహనకృష్ణ తెలిపారు.

# జాతీయ రాజకీయాలను సైతం ప్రభావితం చేసిన యుగపురుషుడు ఎన్టీఆర్

## ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు , ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు



చిలకలూరిపేట, (చైతన్యరథం): ఎన్టీఆర్ అంటే కేవలం వ్యక్తి కాదని, ఆయనొక మహాశక్తి అని, టీడీపీ ఆవిర్భావంతో ఆయనకు ముందు, తర్వాత అనేంతలా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్ని ఆ యుగపురుషుడు ప్రభావితం చేశాడని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, ఎంపీ లావు ( కృష్ణ దేవరాయలు తెలిపారు. సామాజిక సంస్కరణలతో పాటు, అనేక ప్రజాకర్షక పథకాలతో తెలుగువారి హృదయాల్లో సుస్థిరస్థానం సంపాదించిన గొప్ప ధీరోధాత్తుడు ఎన్టీఆర్ అని ఎమ్మెల్యే, ఎంపీలు కొనియాడారు. ఎన్‌టీఆర్ వర్ధంతి సందర్భంగా పలుచోట్ల నివాళులు అర్పించి, అన్నదాన శిబిరాలు ప్రారంభించిన ప్రత్తిపాటి ఎన్టీఆర్ 30వ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం పట్టణంలోని ఎన్.ఆర్.టీ కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే, ఎంపీ ఘన నివాళులు అర్పించి, అన్నదానాన్ని ప్రారంభించి, స్వయంగా ప్రజలకు ఆహారపదార్థాలు వడ్డించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నగా తెలుగువారి గుండెల్లో చెరగని ముద్ర వేసిన ఎన్టీఆర్ నిజంగా కారణజన్ముడన్నారు. అఖిల భారతావని మెచ్చేలా ఆయన సాగించిన సుపరిపాలన, చేపట్టిన పాలనా సంస్కరణలు నేటికీ ఎందరో రాజకీయనాయకులకు దిక్సూచిగా నిలిచాయ,న్నారు. ఎన్. ఆర్.టీ కూడలిలోని విగ్రహానికి నివాళులు అర్పించిన అనంతరం ప్రత్తిపాటి స్థానిక కూటమినాయకులతో కలిసి అడ్డరోడ్డు వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి, 26, 27, కళామంధీర్ సెంటర్, 32 భవన్నషి నగర, 34,35 కార్డులు సుగాలీకాలనీ, 7వ వార్డు, పసుమర్రు, గోరంట్లవారిపాలెం, నాగభైరువారిపాలెం గ్రామాల్లోని ఎన్టీఆర్ విగ్రహాలకు నివాళులు అర్పించారు. 7 వ వార్డులో నిర్వహించిన వర్ధంతి సందర్భంగా ప్రత్తిపాటి 300మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఎన్.ఆర్.టీ కూడలిలోని మోటార్ మెకానిక్స్ వర్కర్లు, చిరు వ్యాపారులు ఏర్పాటుచేసిన అన్నదానాన్ని ప్రత్తిపాటి ప్రారంభించారు. టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# 'పెద్ది' న్యూ లుక్ అదిరింది



రామ్ చరణ్ హీరోగా తెరకెక్కుతున్న స్పోర్ట్స్ డ్రామా 'పెద్ది' నుంచి బీస్ట్ మోడ్‌లో న్యూ లుక్ ఆకట్టుకుంటోంది. బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. త్వరలో తాజా షెడ్యూల్ ప్రారంభం కాబోతోంది. ఈ షెడ్యూల్ కోసం రామ్ చరణ్ ప్రత్యేకంగా సిద్ధమవుతున్నారు. బీస్ట్ మోడ్‌లో ఉన్న లుక్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సినిమా ఫస్ట్ సింగిల్ 'చికిరి చికిరి' ఐదు భాషలలో 200 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి ప్రపంచ రికార్డులను బద్దలు కొట్టింది. ఏ ఆర్ రెహమాన్ మ్యూజిక్, రామ్ చరణ్ వైరల్ డ్యాన్స్‌తో ఈసాంగ్ విశేష ప్రాచుర్యం పొందింది. త్వరలోనే మరో పాటని రిలీజ్ చేయబోతున్నారు. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు ఈ సినిమా నిర్మిస్తున్నారు, సుకుమార్ రైటింగ్స్‌తో కలిసి మైత్రి మూవీమేకర్స్ సమర్పణలో ఈ సినిమా రూపొందుతుంది. జాన్వీ కపూర్ హీరోయిన్. మార్చి 27న పెద్ది సినిమా గ్రాండ్‌గా పాన్ – ఇండియా స్థాయిలో విడుదల కానుంది.



# మరణం లేని మహా మనీషి ఎన్టీఆర్

విశ్వ విఖ్యాత నట సార్వ భౌమ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు, అభిమానులు, సినీ, రాజకీయ ప్రముఖులు ఆయనకు నివాళులు అర్పించారు. ఫిల్మ్‌నగర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి సినీ పరిశ్రమకు చెందిన పలు శాఖల ప్రముఖులు పూల మాలలతో నివాళి అర్పించి, ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

పరుచూరి గోపాలకృష్ణ మాట్లాడుతూ 'మనదేశం' చిత్రంలో ఎన్టీఆర్ చెప్పిన డైలాగ్ ప్రకారమే ఒక్కోమెట్టు ఎక్కుతూ ఏ స్థాయికి ఎదిగారో అందరికీ తెలిసిందే అన్నారు. ఆయన మనల్ని విడిచి 30 ఏళ్లు దాటినా... ఇప్పటికీ మా అందరికీ సజీవంగా వచ్చి పలకరిస్తునట్టే ఉంటుంది. ఆయన లేరని ఏరోజు అనుకోలేదు. పరుచూరి బ్రదర్స్ 400లకు పైగా చిత్రాలకు రచయితలుగా పని చేసి ఈ స్థాయికి చేరుకున్నామంటే ఎన్టీఆరే కారణం అన్నారు.

దర్శక, నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ మాట్లాడుతూ 'తెలుగువారి ఆత్మగౌరవాన్ని పెంచిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. స్వార్థం లేని మనిషాయన. సినిమాల్లో ఆయన చేయని ప్రయోగం లేదు.. కథ లేదు. అలాంటి వ్యక్తిని ఏడాదికి ఓసారి జయంతి, వర్ధంతులకు గుర్తు చేసుకొని, పూల మాలలు వేసి నివాళులు అర్పించడం కాదు.. రాజకీయంలో అయినా, సినిమాల్లో అయినా ఆయన్ను ఆదర్శంగా తీసుకునే ధైర్యం ఉండాలి. ఇవాళ ఎంతమందిలో ఆ ధైర్యం ఉంది. ఆయనలా స్వార్థం లేకుండా ఈ రోజున రాజకీయం చేయగలరా? చేయాలనే ఆలోచన జనాల్లో రావాలంటే ఆయన్ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

నిర్మాత కాజా సూర్యనారాయణ మాట్లాడుతూ 'తెలుగు సినిమా చరిత్రలో నంబర్‌వన్ ఎన్టీఆర్ అన్నారు. ఆయన ఆ రోజున తెలుగుదేశం పార్టీ స్థాపించకపోతే ఈ రోజున చాలామంది రాజకీయాల్లో, పలు పదవుల్లో ఉండేవారు కారన్నారు.

నటుడు మాదాల రవి మాట్లాడుతూ 'తెలుగుజాతి ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప వ్యక్తి నందమూరి తారకరామారావు. తెలుగు జాతికి, సినిమాకు గుర్తింపు తీసుకొచ్చిన అలాంటి వ్యక్తి భారతరత్న ఇవ్వాలి. దానికోసం మనమంతా కృషి చేయాన్నారు.

దర్శకుల సంఘం అధ్యక్షుడు వీరశంకర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ అంటే క్రమశిక్షణకు మారుపేరు. తెలుగువారికే కాదు. ఆయన ప్రారంభించిన ప్రాంతీయ పార్టీకి దేశంవ్యాప్తంగా గుర్తింపు తెచ్చారు. ఆయన మహా నటుడే కాదు.. గొప్ప దర్శకుడు కూడా అన్నారు.

దర్శకుడు వైవీఎస్ చౌదరి మాట్లాడుతూ భావితరాలకు వారి గురించి తెలియాలనే ఉద్దేశంతో చరిత్రలో గొప్ప వ్యక్తులకే విగ్రహాలు పెడుతుంటారన్నారు. కొందరు అవతార పురుషులు, మహానుభావులకే జననం– మరణం అని కాకుండా జయంతి, వర్ధంతి అని చెబుతాం. అలాంటి ప్రయాణం ఎన్టీఆర్‌ది. వెండితెర వేల్పుగా నిలిచారు. అంకితభావం, కార్యదక్షత, క్రమశిక్షణతో అగ్రస్థానాన్ని అధిష్టించారు. మద్రాసీలు అని పిలిచే మనల్ని తెలుగుజాతి అని చాటులూ ప్రపంచవ్యాప్తంగా మన ఉనికికి తెలిపారన్నారు.

నిర్మాత ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ప్రతి నటుడికి నందమూరి తారకరామారావు ఓ శిక్షణాలయం అన్నారు. ప్రతి నటుడు, రాజకీయ నాయకుడు ఆయన్ను ఆదర్శంగా తీసుకోవాలి. తెలుగువాడి పౌరుషం, పరాక్రమం ప్రపంచానికి చాటి చెప్పి ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు.

నందమూరి జానకీరామ్ భార్య దీపిక, మోహనరూప, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఎన్టీఆర్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

# నేనలా అనలేదు..
# నా మాటలు తప్పుగా అర్థం చేసుకున్నారు



బాలీవుడ్‌లో అవకాశాలు తగ్గడంపై తాను చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారడంతో సంగీత దిగ్గజం ఏఆర్ రెహమాన్ స్పందించారు. తన మాటలను తప్పుగా అర్థం చేసుకుని వక్రీకరించారంటూ వీడియో సందేశాన్ని విడుదల చేశారు. ఈ.. వీడియోలో రెహమాన్ మాట్లాడుతూ.. నేను ఎప్పుడూ ఎవరినీ బాధ పెట్టాలని అనుకోలేదు. భారత్ నాకు ఇల్లు. ఇక్కడే సంగీతాన్ని నేర్చుకున్నాను. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలే నాకు నిజమైన గురువులు. నేను ఎప్పటికీ దేశాన్ని లేదా ప్రజలను విమర్శించలేదు. భారత్ నాకు ఎప్పుడూ స్ఫూర్తే..అని చెప్పారు. తాను చెప్పాలనుకున్న అసలు అంశం సంగీతం, కళాకారులకు దక్కాల్సిన గౌరవం తగ్గిపోతున్నదనేనని ఆయన వివరించారు. ఒకప్పుడు సంగీతానికి ఉన్న ప్రాధాన్యం ఇప్పుడు తగ్గుతూ, కమర్షియల్ అంశాలే ఎక్కువ అవుతున్నాయని అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో తన వ్యాఖ్యలను మతంతో ముడిపెట్టి చూడడం సరైంది కాదని, ఎవరి మనోభావాలనూ దెబ్బతీయాలనే ఉద్దేశం తనకు లేదని స్పష్టం చేశారు. కళ, సంగీతం, దేశం పట్ల తన ప్రేమ ఎప్పటికీ మారదని పేర్కొన్నారు.

ఇదిలా ఉండగా, అంతకుముందు ఓ ఇంటర్వ్యూలో రెహమాన్ మాట్లాడుతూ.. బాలీవుడ్‌లో తనకు అవకాశాలు తగ్గడానికి పలు కారణాలు ఉండొచ్చని, అందులో మతం కూడా ఒక కారణం అయి ఉండవచ్చేమో అన్న భావన వ్యక్తం చేశారు. ఆ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. మత ప్రస్తావనపై పలువురు బాలీవుడ్ ప్రముఖులు, నెటిజన్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. దీంతో రెహమాన్ స్పందించి వివరణ ఇచ్చారు.

## కాపీరైట్ ఉల్లంఘనకు రూ.84 కోట్లు నష్టపరిహారం చెల్లించండి

**- ధనుష్ సినిమాపై బాంబే హైకోర్టును ఆశ్రయించిన 'ఈరోస్'**

తమిళ నటుడు ధనుష్ సినిమాకు కోర్టు ఇబ్బందులు ఎదురయ్యాయి. ధనుష్, కృతి సనన్ జంటగా నటించిన లేటెస్ట్ మూవీ 'తేరే ఇష్క్ మే' (తెలుగులో అమరకావ్యం). గతేడాది నవంబరులో థియేటర్లలో విడుదలైన ఈ సినిమా ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. ఈ నెల 23 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుంది. ఈ క్రమంలోనే ఈ చిత్రానికి చిక్కులు ఎదురయ్యాయి. గతంలో తాము నిర్మించిన హిట్ మూవీ 'రాంఝునా'కు సీక్వెల్ అని 'తేరే ఇష్క్ మే'ను ప్రచారం చేశారని, దానికి తమ అనుమతి తీసుకోలేదని ఇరోస్ ఇంటర్నేషనల్ సంస్థ) ఆరోపించింది. ఈ మేరకు బాంబే హైకోర్టును ఆశ్రయించింది. నిర్మాణ సంస్థ 'కలర్ ఎల్లో', దర్శకుడు ఆనంద్ ఎల్.రాయ్ కాపీరైట్ చట్టాన్ని ఉల్లంఘించారని, తమ ప్రతిష్ఠను దెబ్బ తీశారని, అందుకు గానూ రూ.84 కోట్లు నష్టపరిహారంగా ఇప్పించాలంటూ పిటిషన్ దాఖలు చేసింది. 'రాంఝునా'లోని కొన్ని పాత్రలు 'తేరే ఇష్క్ మే'లో కొనసాగాయని పేర్కొంది. 2013లు విడుదలైన 'రాంఝునా'కూడా ధనుష్–ఆనంద్ ఎల్.రాయ్ కాంబినేషన్లో రూపొందిందే.




# తెలుగులో నా ఫేవరెట్ హీరో విజయ్ దేవరకొండ



బాలీవుడ్ యంగ్ హీరోయిన్ సారా అర్జున్ ఇటీవలే దురంధర్ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్‌ను తన ఖాతాలో వేసుకుంది. త్వరలోనే తెలుగు ప్రేక్షకుల ముందుకు రానుంది. టాలీవుడ్ డైరెక్టర్ గుణశేఖర్ తెరకెక్కించిన 'యుఫోరియా' మూవీతో తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు వస్తోంది. ఇటీవల విడుదలలైన ట్రైలర్ ఆకట్టుకుంటోంది. ఈ సినిమా ఫిబ్రవరి 6న విడుదల కానుంది. ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ కార్యక్రమంలో సారా అర్జున్ అచ్చ తెలుగులో అనర్గళంగా మాట్లాడి అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. తెలుగులో నటించడం చాలా గర్వంగా ఉందన్నారు. ఈ సందర్భంగా యాంకర్ అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలిచ్చింది. తెలుగులో మీ ఫేవరేట్ హీరో ఎవరు అనే ప్రశ్నకు బదులిస్తూ.. తెలుగులో చాలామంది హీరోలు ఉన్నారని..కానీ తనకు మాత్రం విజయ్ దేవరకొండ ఫేవరేట్ హీరో అని చెప్పింది. కాగా.. గుణశేఖర్ దర్శకత్వం వహిస్తున్న 'యుఫోరియా చిత్రంలో భూమిక, సారా అర్జున్, గౌతమ్ వాసుదేవ్ మేనన్ ప్రధానపాత్రల్లో నటింటారు. ఈ సినిమాకు నీలిమా గుణశేఖర్ నిర్మాతగా వ్యవహరించారు. డ్రగ్స్ వల్ల యువత ఎదుర్కొన సమస్యల నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కించారు.